అభ్యుదయం

The Pride of Telugu national daily

RNI: TEL TEL /2019/12836



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ మంగళవారం 24-11- 2026 సంపుటి : 6 సంచిక : 275 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

గోదావరి పుష్కరాలు-2027 లోగో, ట్యాగ్‌లైన్ రూపకల్పనకు పోటీలు



- గోదావరి పుష్కరాలు--2027ను వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు
- పుష్కరాల ఆధ్యాత్మిక విశిష్టత, తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా లోగో రూపకల్పన
- అధికారిక లోగో, ట్యాగ్‌లైన్ కోసం రాష్ట్రవ్యాప్త పోటీలు
- ఫైన్ ఆర్ట్స్, ఆర్కిటెక్చర్ విద్యార్థుల సృజనాత్మకతకు ప్రోత్సాహం
- హైదరాబాద్‌లో పోటీల వర్క్‌షాప్‌ను ప్రారంభించిన మంత్రులు పొన్నం,

హైదరాబాద్, నవంబర్ 23: అభ్యుదయంవచ్చే ఏడాది తెలంగాణలో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు-2027ను అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా పుష్కరాల ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, తెలంగాణ ఉత్తమ్
- బాసర నుంచి భద్రాచలం వరకు పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం ప్రణాళిక
- భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు, ప్రత్యేక ఏర్పాట్లు
- నవంబర్ 30 వరకు లోగో, ట్యాగ్‌లైన్ డిజైన్ల స్వీకరణ
- ఉత్తమ డిజైన్లకు రూ.లక్ష, రూ.50 వేలు, రూ.25 వేల నగదు బహుమతులు

కృష్ణా డెల్టాకు నీళ్లివ్వలేమన్న తెలంగాణ

- నాగార్జునసాగర్ నీటి కేటాయింపులపై ఏపీ, తెలంగాణ మధ్య తీవ్ర భిన్నాభిప్రాయాలు
- కృష్ణా డెల్టాకు నీటి విడుదలపై పట్టుబట్టిన ఆంధ్రప్రదేశ్
- చుక్క నీరు కూడా ఇచ్చే పరిస్థితి లేదన్న తెలంగాణ అధికారులు
- ఏపీకి 19 టీఎంసీలు.. తెలంగాణకు ఫిబ్రవరి చివరి వరకు 21 టీఎంసీలు అవసరం



నేపాల్ ప్రధానికి శ్రీకాళహస్తి కలంకారీ సంపూర్ణ రామాయణం పెయింటింగ్ బహూకరించిన మోదీ

భారత్--నేపాల్ శతాబ్దాల ఆధ్యాత్మిక బంధానికి ప్రతీకగా ప్రత్యేక కానుకలు



- భారత్‌లో నేపాల్ ప్రధాని బాలేంద్ర షా అధికారిక పర్యటన
- నేపాల్ పీఎంకు కాశీ పవిత్ర గంగాజలం బహూకరణ
- ఇరు దేశాల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుబంధానికి ప్రతీకగా కానుకలు
- బాలేంద్ర షాకు ఘన స్వాగతం పలికిన ప్రధాని నరేంద్ర మోదీ
- కాశీ గంగాజలంతో పాటు బనారసి బ్రోకేడ్ శాలువా అందజేత
- శ్రీకాళహస్తి కలంకారీ కళలో సంపూర్ణ రామాయణం చిత్రీకరణ
- అయోధ్య--జనక్‌పూర్ పవిత్ర అనుబంధాన్ని చాటిన రామాయణ పెయింటింగ్
- భారతీయ చేనేత, హస్తకళా వైభవానికి అద్దం పట్టిన బహుమతులు ఇరు దేశాల సాంస్కృతిక వారసత్వం, స్నేహబంధానికి కానుకలు ప్రతీక

న్యూఢిల్లీ, అభ్యుదయం

భారత్, నేపాల్ దేశాల మధ్య శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక, నాగరికతా సంబంధాలను ప్రతిబింబించేలా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేపాల్ ప్రధానికి అరుదైన బహుమతులను అందజేశారు. భారత్‌లో అధికారిక పర్యటనలో ఉన్న నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు ప్రధాని మిగతా 2లో

గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి..

- సమ్మిట్‌కు భారీగా హాజరుకానున్న దేశ, విదేశీ ప్రతినిధులు
- ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా ప్రతినిధులకు ప్రవేశం
- ప్రతినిధుల కోసం ఫుడ్ కోర్టులు, మెరుగైన ఇంటర్నెట్ సదుపాయాలు
- ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు ఎయిర్ షో వీక్షించే అవకాశం
- ప్రముఖ యూనివర్సిటీలను ఎడ్యుకేషన్ పెవిలియన్‌కు ఆహ్వానించాలి



- గ్లోబల్ సమ్మిట్‌కు దేశ, విదేశాల నుంచి భారీగా తరలిరానున్న ప్రతినిధులు
- భద్రత, వసతులు, రవాణా, ఆతిథ్య ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి
- ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీతో ప్రతినిధులకు ప్రవేశం
- విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ
- ప్రతినిధుల కోసం ఫుడ్ కోర్టులు, మెరుగైన ఇంటర్నెట్ సదుపాయాలు
- సహాయ సహకారాల కోసం ప్రత్యేక లైజనింగ్ ఆఫీసర్ల నియామకం
- సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబం
- సమ్మక్క--సారలమ్మ ఆలయ తోరణాల నమూనాలతో అలంకరణలు
- ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు ఎయిర్ షో వీక్షణ అవకాశం
- ప్రముఖ దేశ, విదేశీ విశ్వవిద్యాలయాలకు ఎడ్యుకేషన్ పెవిలియన్‌లో ఆహ్వానం
- ప్రతినిధుల ఆహ్వాన బాధ్యతలను మంత్రులకు అప్పగించాలని సూచన
- ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు: సీఎం రేవంత్ రెడ్డి

మిగతా 2లో

హైదరాబాద్, అభ్యుదయం

రాష్ట్రంలో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే దేశ, విదేశీ ప్రతినిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమ్మిట్‌కు పెద్ద ఎత్తున ప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో భద్రత, వసతులు, రవాణా, ఆతిథ్యం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విధుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మిగతా 2లో



రష్యాకు భారీ దెబ్బ..

-నౌకతో పాటు రష్యా కేఏ-27 హెలికాప్టర్ కూడా ధ్వంసం
-వీడియో పంచుకున్న జెలెన్‌స్కీ
- బియా తీరంలో రష్యా నౌకాదళంపై ఉక్రెయిన్ డ్రోన్ల విరుచుకుపాటు
- ఏడు నేవల్ డ్రోన్లతో అత్యాధునిక యుద్ధనౌకపై మెరుపుదాడి
- 2023లో రష్యా నౌకాదళంలో చేరిన 'మెర్కూలీ' నౌక ధ్వంసం
- నౌకతో పాటు కేఏ-27 పోరాట హెలికాప్టర్ సైతం బుగ్గిపాలు
- రష్యా ఆయుధ రవాణా నౌక 'ఎంవీ అంగారా'పైనా ఉక్రెయిన్ దాడి
- దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పంచుకున్న జెలెన్‌స్కీ
- ఆపరేషన్‌లో పాల్గొన్న సైనికులకు ఉక్రెయిన్ అధ్యక్షుడి అభినందనలు

2లో

- నేర దర్యాప్తులో శాస్త్రీయ ఆధారాల సేకరణ అత్యంత కీలకం
- నూతన నేర చట్టాల ప్రకారం 'ఇ-సాక్ష్య' ద్వారా ఆడియో, వీడియో ఆధారాల నమోదు తప్పనిసరి
- పోలీస్ సిబ్బందిలో సాంకేతిక నైపుణ్యాల పెంపునకు డ్యూటీ మీట్
- ముంబైలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ జట్టు ఎంపిక
- రాష్ట్రంలోని 16 పోలీస్ విభాగాల నుంచి 500 మంది పోటీదారుల పాల్గొనడం

2లో మిగతా

జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీస్

విజయపరంపర కొనసాగాలి

మూడు అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లలో ఛాంపియన్‌గా నిలిచిన తెలంగాణ పోలీస్: సీపీ మహేష్ భగవత్

- వరుసగా మూడు అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లలో తెలంగాణకు ఛాంపియన్‌షిప్
- జాతీయ స్థాయిలో విజయపరంపరను కొనసాగించాలి: సీపీ మహేష్ భగవత్
- రాజేంద్రనగర్ పోలీస్ అకాడమీలో మూడో రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్--2026 ప్రారంభం



హైదరాబాద్, అభ్యుదయం

జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీస్ శాఖ సాధించిన విజయాల పరంపరను కొనసాగించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్ ఆకాంక్షించారు. వరుసగా మూడు అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లలో ఓవరాల్ టీమ్ ఛాంపియన్‌షిప్ సాధించిన తెలంగాణ పోలీస్, భవిష్యత్తులోనూ అదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సోమవారం రాజేంద్రనగర్‌లోని ఆర్‌బీవీఆర్ఆర్

తెలంగాణ యువతకు జర్మనీలో ఉద్యోగావకాశాలు..

నైపుణ్య భాగస్వామ్యానికి ముందడుగు



2లో

- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ నైపుణ్య శిక్షణ
- రాష్ట్రంలో 300 ఐటీఐలు.. ఇప్పటికే 65 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలు
- మరో 54 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

ఆడబిడ్డకే న్యాయం చేయలేనివారు.. రాష్ట్ర మహిళలకు ఏం న్యాయం చేస్తారు?

2లో

పేద కుటుంబాలకు అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా.. ప్రీమియం లేకుండానే రూ.5 లక్షల భద్రత

మహిళల ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట: వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీస్ విజయపరంపర కొనసాగాలి





తెలంగాణ పోలీస్ అకాడమీలో మూడవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్-2026ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. నేర స్థలానికి మొదట చేరుకునే పోలీసు అధికారి సేకరించే ఆధారాలే దర్యాప్తు దిశను నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. 2024 జూలై 1 నుంచి అమల్లోకి వచ్చిన నూతన నేర చట్టాల ప్రకారం నేర స్థలంలో 'ఇ-సాక్ష్య' ద్వారా ఆడియో, వీడియో ఆధారాల సేకరణ తప్పనిసరి అయిందని తెలిపారు. గతంలో క్లూస్ టీమ్ నిర్వహించిన బాధ్యతలను ఇప్పుడు ప్రతి పోలీస్ స్టేషన్ సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ డ్యూటీ మీట్ ద్వారా సిబ్బందికి అవసరమైన నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందుతాయని చెప్పారు.వచ్చే డిసెంబర్ 15 నుంచి 20 వరకు ముంబైలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరగనున్న అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌కు తెలంగాణ జట్టును ఎంపిక చేసేందుకు ఈ నాలుగు రోజుల పోటీలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. గత మూడేళ్ల విజేతలకు నిబంధనల ప్రకారం తిరిగి అవకాశం లేకపోవడంతో కొత్త ప్రతిభను గుర్తించి, సీఐడీ పర్యవేక్షణలో 15 నుంచి 20 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయి పోటీలకు పంపనున్నట్లు వెల్లడించారు.అడిషనల్ సీపీ (క్రైమ్స్ అండ్ సిట్) ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 16 పోలీస్ విభాగాల నుంచి సుమారు 500 మంది పోటీదారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు. నాలుగు రోజుల పాటు ఆరు ప్రధాన విభాగాల్లో మొత్తం 21 అంశాలలో పోటీలు నిర్వహించనున్నట్లు వివరించారు .సైంటిఫిక్ ఎయిడ్స్ టు ఇన్వెస్టిగేషన్, పోలీస్ ఫోటోగ్రఫీ, పోలీస్ వీడియోగ్రఫీ, ఐటీ ప్రొఫిషియెన్సీ, డాగ్ స్క్వాడ్, యాంటీ సబోటేజ్ చెక్ విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఎం. రమేష్, అడిషనల్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, సీఐడీ డీఐజీ నారాయణ నాయక్, పలువురు డీసీపీలు, పోలీస్ ఉన్నతాధికారులు, విశ్రాంత పోలీసు అధికారులు, న్యాయనిర్ణేతలు, వివిధ విభాగాల నుంచి వచ్చిన పోటీదారులు పాల్గొన్నారు.

రష్యాకు భారీ దెబ్బ..

-అత్యాధునిక నౌక 'మెర్క్యురీ'ని జలసమాధి చేసిన ఉక్రెయిన్

ఏడు నేవల్ డ్రోన్లను ఉపయోగించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ సోమవారం అధికారికంగా ప్రకటించారు. దీంతో పాటు శత్రువు ఆయుధ రవాణాకు ఉపయోగిస్తున్న 'ఎంవీ అంగారా' అనే రష్యన్ సరుకు రవాణా (కార్గో) నౌకను కూడా తాము విజయవంతంగా దెబ్బతీశామని ఆయన వెల్లడించారు.
రష్యా దురాక్రమణకు దీటుగా ఉక్రెయిన్ చేపట్టిన అత్యుత్తమ ఆపరేషన్ ఇదని జెలెన్స్కీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ దాడిని తిప్పికొట్టేందుకు రష్యా బలగాలు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఉక్రెయిన్ డ్రోన్ల దాడి ధాటికి రష్యా యుద్ధనౌక మునిగిపోయిందని తెలిపారు. ఈ 'మెర్క్యురీ' నౌక రష్యా నౌకాదళంలో అత్యంత సరికొత్తది అని, ఉక్రెయిన్‌పై పూర్తిస్థాయి యుద్ధం మొదలైన తర్వాతే 2023లో దీన్ని రష్యా సైన్యంలోకి చేర్చుకున్నారని ఆయన వివరించారు. ఈ నౌక మునిగిపోవడంతో పాటు దానిపై ఉన్న 'కేఏ-27' పోరాట హెలికాప్టర్ కూడా పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. మరోవైపు, ఉక్రెయిన్ భూభాగంపై తాము పెద్ద ఎత్తున ప్రతిదాడులు చేపట్టినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. గత 24 గంటల్లో ఉక్రెయిన్ సైన్యానికి చెందిన డ్రోన్ తయారీ కేంద్రాలు, నిల్వ ప్రాంతాలు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై క్షిపణులు, రాకెట్లు, డ్రోన్లతో విరుచుకుపడినట్లు తెలిపింది. రష్యన్ వార్తా సంస్థ టాస్ ప్రకారం.. మొత్తం 142 జిల్లాల్లోని ఉక్రెయిన్ ఇంధన, రవాణా మౌలిక సదుపాయాలు, ఆయుధ డిపోలు, సైనిక విమానాశ్రయాలు, విదేశీ సైనికులు తలదాచుకున్న ప్రాంతాలను రష్యా బలగాలు లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించాయి.

నేపాల్ ప్రధానికి శ్రీకాళహస్తి కలంకారీ సంపూర్ణ రామాయణం పెయింటింగ్ బహూకరించిన మోదీ

మోదీ సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు కాశీ పవిత్ర గంగాజలం, బనారసి బ్రోకేడ్ శాలువా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీకాళహస్తి కలంకారీ సంపూర్ణ రామాయణం పెయింటింగ్‌ను కానుకలుగా బహూకరించారు.కాశీలోని పవిత్ర గంగా నది నుంచి సేకరించిన జలాన్ని కళాత్మకంగా రూపొందించిన ఇత్తడి కలశంలో ఉంచి నేపాల్ ప్రధానికి అందించారు. కాశీ విశ్వనాథుని సన్నిధి నుంచి తెచ్చిన ఈ గంగాజలం పవిత్రతకు, భక్తికి, దైవిక ఆశీస్సులకు నిదర్శనంగా నిలుస్తుంది. కాశీ విశ్వనాథునికి, ఖాట్మండులోని పశుపతినాథునికి మధ్య గల అనాది ఆధ్యాత్మిక బంధాన్ని ఈ కానుక గుర్తుచేస్తుంది. ఇరు దేశాల ప్రజల మధ్య శాంతి, శ్రేయస్సు, ఆధ్యాత్మిక ఐక్యతను పెంపొందించడానికి ఇది సంకేతమని పేర్కొన్నారు.వీటితో పాటు వారణాసి చేనేత కళాకారులు అత్యంత నైపుణ్యంతో నేసిన బనారసి బ్రోకేడ్ సిల్క్ శాలువాను ప్రధాని మోదీ బహూ కరించారు. ఈ శాలువాను గుజరాత్‌కు చెందిన సంప్రదాయ సదేలీ కళాకృతితో కూడిన చెక్క పెట్టెలో ఉంచి అందజేశారు. వారణాసి, గుజరాత్ రాష్ట్రాల హస్తకళా వైభవాన్ని, తరతరాల నైపుణ్యాన్ని ఈ బహుమతులు చాటిచెబుతున్నాయి.అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ శ్రీకాళహస్తి శైలిలో రూపొందించిన 'సంపూర్ణ రామాయణం' కలంకారీ పెయింటింగ్‌ను కూడా నేపాల్ ప్రధానికి ప్రధాని మోదీ అందజేశారు. వెదురు కలం, సహజసిద్ధమైన రంగులను ఉపయోగించి పత్తి వస్త్రంపై శ్రీరాముడి జననం, వనవాసం, రావణ సంహారం, అయోధ్యకు తిరుగు ప్రయాణం వంటి ప్రధాన ఘట్టాలను అద్భుతంగా చిత్రించారు. శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్యకు, సీతాదేవి జన్మస్థలమైన జనక్‌పూర్‌కు మధ్య గల పవిత్ర సంబంధాన్ని ఈ పెయింటింగ్ ప్రతిబింబిస్తుంది. ఇరు దేశాల ఉమ్మడి వారసత్వాన్ని, శాశ్వత మైత్రిని ఈ ప్రత్యేక కానుకలు మరింత బలోపేతం చేస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

కృష్ణా డెల్టాకు నీళ్లివ్వలేమన్న తెలంగాణ



హైదరాబాద్,
హైదరాబాద్‌లోని జలసౌధ వేదికగా సోమవారం జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) త్రిసభ్య కమిటీ సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. నాగార్జునసాగర్ నుంచి నీటి కేటాయింపులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో నీటి పంపకాల అంశాన్ని పూర్తిస్థాయి బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయించాలని అధికారులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ అవసరాల నిమిత్తం 19 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరగా, తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు తమకు 21 టీఎంసీలు అవసరమని ప్రతిపాదించింది. ఇరు రాష్ట్రాలు తమ అవసరాల మేరకు నీటి విడుదలకు పట్టుబట్టడంతో బోర్డు ఎలాంటి నిర్ణయాన్ని ఖరారు చేయలేకపోయింది. ఇదే సమయంలో తెలంగాణ అధికారులు పల్నాడు వాటర్ గ్రిడ్ అంశాన్ని లేవనెత్తగా, ఆ పనులను గ్రామీణ నీటి సరఫరా శాఖ పర్యవేక్షిస్తోందని, తమ వద్ద ఆ వివరాలు లేవని ఏపీ జలవనరుల శాఖ అధికారులు స్పష్టం చేశారు.సమావేశం అనంతరం తెలంగాణ ఇంజినీర్-ఇన్-చీఫ్ రమేశ్‌బాబు మీడియాతో మాట్లాడుతూ
ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో కేవలం 45 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలిపారు. వచ్చే ఏడాది జూలై వరకు ఈ నీటిని ఎంతో పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఇందులో హైదరాబాద్ నగర తాగునీటి అవసరాల కోసమే జూలై వరకు కనీసం 15 టీఎంసీలు తప్పనిసరిగా అవసరమవుతాయని, మరో 5 టీఎంసీల వరకు ఆవిరయ్యే అవకాశం ఉందని వివరించారు.
ఈ క్రమంలో సాగర్ నీటిని కేవలం తాగునీటి అవసరాలు, కుడి, ఎడమ కాల్వల పరిధిలోని అవసరాలకే వినియోగించాలని తాము స్పష్టం చేశామన్నారు. కృష్ణా డెల్టాకు నాగార్జునసాగర్ నుంచి చుక్క నీరు కూడా ఇచ్చే పరిస్థితి లేదని తేల్చిచెప్పినట్లు వెల్లడించారు. హైదరాబాద్ తాగునీటి కోటా పోను మిగిలిన 25 టీఎంసీల వినియోగంపై మాత్రమే చర్చించాలని బోర్డుకు సూచించామన్నారు. ఏపీకి ఇప్పటికే పులిచింతలలో 42 టీఎంసీల నీరు ఉందని, పట్టిసీమ ద్వారా కూడా డెల్టాకు నీరు చేరుతోందని గుర్తుచేశారు.
మరోవైపు ఏపీ ఇంజినీర్-ఇన్-చీఫ్ నరసింహమూర్తి మాట్లాడుతూ
కృష్ణా డెల్టా అవసరాల కోసం నీటిని విడుదల చేయాల్సిందేనని తాము బోర్డు వద్ద గట్టిగా పట్టుబట్టామని తెలిపారు. డెల్టా తాగు, సాగునీటి అవసరాలపై 10 రోజుల క్రితమే కేఆర్ఎంబీకి అధికారికంగా లేఖలు కూడా రాసినట్లు పేర్కొన్నారు. ఇక పల్నాడు వాటర్ గ్రిడ్ అంశంపై ఈ భేటీలో ఎలాంటి చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో, త్వరలోనే నిర్వహించనున్న కేఆర్ఎంబీ పూర్తిస్థాయి బోర్డు సమావేశంలోనే కృష్ణా జలాల తాజా కేటాయింపులపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

తెలంగాణ యువతకు జర్మనీలో ఉద్యోగావకాశాలు.

న్యూఢిల్లీ, నవంబర్ 23 :తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు జర్మనీలో నైపుణ్యం కలిగిన ఉద్యోగుల కొరతను అధిగమించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. జర్మనీలోని లోయర్ సాక్సనీ రాష్ట్రంతో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, అంతర్జాతీయ కార్మిక వలసలపై భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు రాష్ట్ర శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సోమవారం న్యూఢిల్లీలోని జర్మనీ రాయబార కార్యాలయంలో జరిగిన టాలెంట్ మొబిలిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో లోయర్ సాక్సనీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒలాఫ్ లీస్, భారతదేశంలోని జర్మనీ రాయబారి డాక్టర్ జాస్పర్ వీక్, డాక్టర్ బాల రమణితో పాటు ఇరు దేశాలకు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి..

సమ్మిట్‌లో ప్రతినిధులకు ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా ప్రవేశం కల్పించాలని సీఎం సూచించారు. ప్రతినిధులతో అత్యంత మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ప్రతినిధుల కోసం ప్రత్యేకంగా ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేయడంతో పాటు మెరుగైన ఇంటర్నెట్ నెట్‌వర్క్ సదుపాయం కల్పించాలని స్పష్టం చేశారు.

ప్రతినిధులకు అవసరమైన సమాచారం, సహాయ సహకారాలు అందించేందుకు ప్రత్యేక లైజనింగ్ ఆఫీసర్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. సమ్మిట్ ప్రాంగణంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఏర్పాట్లు ఉండాలని, సమ్మక్క-సారలమ్మ ఆలయంలోని తోరణాల నమూనాలను సమ్మిట్‌లో ఉపయోగించాలని అధికారులకు సూచించారు.

గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా నిర్వహించే ఎయిర్ షోతో పాటు ఇతర కార్యక్రమాలను వీక్షించే అవకాశం ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు కల్పించాలని సీఎం ఆదేశించారు. విద్యార్థులకు ఈ కార్యక్రమాలు స్ఫూర్తినిచ్చేలా తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.
సమ్మిట్‌కు ప్రతినిధులను ఆహ్వానించే విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యమైన ప్రతినిధులకు ఆహ్వానాలు పంపే బాధ్యతను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబులకు అప్పగించాలని సూచించారు.
దేశ, విదేశాల్లో పేరుపొందిన ప్రముఖ విశ్వవిద్యాలయాలు సమ్మిట్‌లో ఏర్పాటు చేసే ఎడ్యుకేషన్ పెవిలియన్‌లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ఆడబిడ్డకే న్యాయం చేయలేనివారు.. రాష్ట్ర మహిళలకు ఏం న్యాయం చేస్తారు?

వరంగల్, నవంబర్ 22: కల్వకుంట్ల కుటుంబంలోని మహిళకే న్యాయం చేయలేని వారు రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం న్యాయం చేస్తారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి కంటే అవినీతికే ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు.
వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలం ఆశాలపల్లి గ్రామంలోని కూచన్ గార్డెన్స్‌లో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఎంపీ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బీమా పత్రాలు అందజేసి, దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు.
అనంతరం జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు తమ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై ప్రజలకు సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, మామునూరు విమానాశ్రయం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి అంశాల్లో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

గోదావరి పుష్కరాలు-2027 లోగో, ట్యాగ్‌లైన్ రూపకల్పనకు పోటీలు

సంస్కృతి, ప్రజల మనోభావాలు ప్రతిబింబించేలా అధికారిక లోగో, ట్యాగ్‌లైన్ రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పోటీలు నిర్వహిస్తోంది. ఈ పోటీలకు సంబంధించిన వర్క్‌షాప్‌ను సోమవారం హైదరాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గోదావరి పుష్కరాల లోగో, నినాదం రూపకల్పనకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఫైన్ ఆర్ట్స్, ఆర్కిటెక్చర్ విద్యార్థుల్లోని సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 12 ఏళ్లకు ఒకసారి వచ్చే గోదావరి పుష్కరాల ఆధ్యాత్మిక విశిష్టత, భక్తుల భావోద్వేగాలు, తెలంగాణ సంప్రదాయాలు ప్రతిబింబించేలా లోగో, ట్యాగ్‌లైన్ ఉండాలని సూచించారు.బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రభుత్వం పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు, ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

ఈ నెల 30 వరకు గడువు

గోదావరి పుష్కరాలు-2027 లోగో, ట్యాగ్‌లైన్ పోటీలకు ఈ నెల 21 నుంచి 30వ తేదీ వరకు ఎంట్రీలు స్వీకరించనున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ డిజైన్లను దేవాదాయ శాఖకు ఆన్‌లైన్ లేదా వాట్సాప్ ద్వారా పంపించాలని అధికారులు సూచించారు. ఉత్తమంగా ఎంపికైన మూడు డిజైన్లకు వరుసగా రూ.1 లక్ష, రూ.50 వేలు, రూ.25 వేల నగదు బహుమతులు అందజేయనున్నారు.పోటీలో పాల్గొనదలచిన ఔత్సాహికులు తమ లోగో, ట్యాగ్‌లైన్ డిజైన్లను godavari-pushkaralutg@gmail.com కు 2026 నవంబర్ 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు పంపించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

ఆసియాలోనే రెండో అత్యంత ప్రభావవంతమైన నేతగా ప్రధాని మోదీ

అంతర్జాతీయం,ఆసియా ఖండంలో భారత్ తన ప్రాబల్యాన్ని మరింత విస్తరిస్తూ మూడో అత్యంత శక్తిమంతమైన దేశంగా తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభావవంతమైన నాయకత్వం, బలమైన ఆర్థిక అంచనాలు, వ్యూహాత్మక దౌత్య సంబంధాల అండతో భారత్ ఈ ఘనత సాధించిందని ప్రముఖ అంతర్జాతీయ థింక్ ట్యాంక్ 'లోవీ ఇన్‌స్టిట్యూట్' తాజా 'ఆసియా పవర్ ఇండెక్స్' నివేదికలో వెల్లడించింది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తర్వాత ఆసియాలోనే రెండో అత్యంత ప్రభావవంతమైన ప్రాంతీయ నాయకుడిగా మోదీ నిలిచారని ఈ నివేదిక స్పష్టం చేసింది.లోవీ ఇన్‌స్టిట్యూట్ ప్రాజెక్ట్ లీడ్ డాక్టర్ హంటర్ మార్స్టన్ వివరాల ప్రకారం భారత్ తన స్కోరును 40.5 పాయింట్లకు పెంచుకొని ప్రధాన శక్తిగా స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. 2018లో ఈ ఇండెక్స్ ప్రారంభమైన నాటి నుంచి పరిశీలిస్తే, చైనాతో ఉన్న అంతరాన్ని భారత్ అత్యంత కనిష్ఠ స్థాయికి తగ్గించగలిగింది. అయినప్పటికీ చైనా శక్తి ఇప్పటికీ భారత్ కంటే 80 శాతం అధికంగానే ఉంది. మొత్తం ఎనిమిది కీలక విభాగాల్లో పరిశీలించగా ఐదింటిలో భారత్ మంచి వృద్ధిని నమోదు చేసింది. ఆగ్నేయాసియా దేశాలతో రక్షణ సంబంధాలు బలపడటం, బ్రహ్మోస్ క్షిపణుల విక్రయాలతో భారత్ రక్షణ నెట్‌వర్క్ విభాగంలో 9వ స్థానానికి చేరుకుంది. భారత సాంస్కృతిక ప్రభావం సైతం 43.8 పాయింట్లకు పెరిగింది.

ఆసియా పవర్ ఇండెక్స్‌లో మూడో స్థానంలో భారత్..!



భారతదేశం ఆసియా పవర్ ఇండెక్స్-2026లో ప్రధాన శక్తి హోదాకు చేరుకుందని ఆస్ట్రేలియా కు చెందిన లోవీ ఇన్‌స్టిట్యూట్ తెలిపింది. భారత్ ఆసియా ఖండంలోనే మూడో శక్తిమంతమైన దేశంగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుందని వెల్లడించింది. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోదీ రెండో అతి శక్తిమంతమైన నేతగా రికార్డుల్లో నిలిచారు.

పెరిగిన ప్రాంతీయ రక్షణ భాగస్వామ్యం, ఆగ్నేయాసియాకు బ్రహ్మోస్ క్షిపణుల అమ్మకాలు భారత దేశ రక్షణ వ్యవస్థలను బలోపేతం చేశాయని ఆసియా పవర్ ఇండెక్స్ నివేదిక పేర్కొన్నది. అదేసమయంలో స్థిరమైన వాణిజ్య, పెట్టుబడి సంబంధాలు, ఆర్థిక సంబంధాలు దేశాన్ని మరింత ముందుకు నడిపాయని తెలిపింది. ఆసియాలోని దేశాల శక్తి సామర్థ్యాలు, అవి చూపించే ప్రభావం ఆధారంగా వార్షిక ఆసియా పవర్ ఇండెక్స్ ను నిర్ణయిస్తారు.ఆసియా పవర్ ఇండెక్స్-2025లో 40 పాయింట్ల స్కోరుతో ఉన్న భారత్.. ఈ ఏడాదిలో 0.5 పాయింట్లు మెరుగుపడి 40.5 పాయింట్లకు చేరింది. దాంతో 2018 తర్వాత చైనాతో అంతరం భారీగా తగ్గింది. మొత్తం 100 పాయింట్లకుగానూ అమెరికా 78.9, చైనా 73.6 స్కోరుతో 2026 నాటికి ఆసియాలో అగ్రరాజ్యాలుగా నిలిచాయి. ఇక ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ తర్వాత రెండో అత్యంత సమర్థమైన నాయకుడిగా నిలిచారు.

ఏపీకి వస్తున్న పెట్టుబడులు చూసి అసూయపడే పరిస్థితిలో పక్క రాష్ట్రాలు: ఎమ్మెల్యే సోమిరెడ్డి



అమరావతి, నవంబర్ 23: చిన్న రాష్ట్రం ఏపీకి ఇంత భారీ స్థాయిలో పెట్టుబడులు సాధిస్తున్న మంత్రి లోకేష్ బాబును రాజకీయాలకు అతీతంగా అభినందించాల్సిందిపోయి సాక్షి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి విషం కక్కడం దుర్మార్గమని టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం రాజధాని అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. ఏపీకి వస్తున్న పెట్టుబడులు చూసి పక్క రాష్ట్రాలు అసూయపడే పరిస్థితి వచ్చిందని అన్నారు. మన రాష్ట్ర, బిడ్డల భవిష్యత్తును తీర్చిదిద్దేలా పెట్టుబడులు రావడం చూసి అసూయతో రగిలిపోవడం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు.

జగన్ రెడ్డితో పాటు ఆయనకు చెందిన సాక్షి పత్రికకు కూడా మానవీయ కోణం లేకుండా పోయిందని సోమిరెడ్డి చంద్రమోమన్ రెడ్డి పెదవి విరిచారు. నిద్రలేచినప్పటి నుంచి రాష్ట్రం నాశనమైపోవాలి.. చంద్రబాబు నాయుడికి చెడ్డపేరు రావాలి.. తిరిగి వైసీపీ అధికారంలోకి రావాలనేదే వారి ఉద్దేశమని పేర్కొన్నారు. రాష్ట్రం బాగుండాలని కోరుకుంటూ ప్రజాభిమానం చూరగొనాల్సింది పోయి విషం కక్కడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా మనస్సు మార్చుకుని రాష్ట్రానికి జరిగే మంచిని స్వాగతించాలని జగన్ రెడ్డికి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హితవు పలికారు.

రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పెద్దఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తున్నాయని టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డిచంద్రమోహన్ రెడ్డి తెలిపారు. విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బాబు పెట్టుబడులకు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తున్నారని చెప్పారు. చిన్న రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్.. జాతీయ స్థాయిలో మూడు, నాలుగు స్థానాల్లో ఉండటం లోకేష్ బాబు కృషితోనే సాధ్యమైందని పేర్కొన్నారు.

2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి రూ.32.49 లక్షల కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలు రాగా.. 22.78 లక్షల ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని వివరించారు. గూగుల్ రూ.1.33 లక్షల కోట్లు, రిలయన్స్ రూ.43 వేల కోట్లు, బ్రూక్ ఫీల్డ్ రూ.1.06 లక్షల కోట్లు, రెన్యూ రూ.22 వేల కోట్లు.. ఇలా చెప్పుకుంటూ పోతే లక్షల కోట్ల రూపాయిల పెట్టుబడులు వస్తున్నాయని చెప్పారు. తన నియోజకవర్గం సర్వేపల్లిలో శ్యామ్ మెటాలిక్ ఎనర్జీ సంస్థ రూ.3,600 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేస్తోందని.. పలు పామాయిల్ ప్లాంట్లు కూడా ఏర్పాటవుతున్నాయని తెలిపారు.

కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేస్తామంటే అరెస్టులా?

బీఆర్ఎస్ నేతలకు పోలీసుల అడ్డంకులు



హైదరాబాద్ , నాగార్జునసాగర్ వద్ద ఏపీ ప్రభుత్వం చేపడుతున్న పల్నాడు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు నిర్మాణాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) అధికారులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, దాసోజు శ్రవణ్‌లను హౌస్ అరెస్ట్ చేయగా.. నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని చిట్యాల వద్ద పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు.హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలకు కీలకమైన నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో నీటి నిల్వలను పరిరక్షించాలని, పల్నాడు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు పేరుతో ఏపీ ప్రభుత్వం చేపడుతున్న సొరంగ నిర్మాణాలపై అభ్యంతరాలను పరిశీలించాలని కోరుతూ బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సోమవారం కేఆర్ఎంబీ అధికారులను కలవాలని నిర్ణయించింది. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, సీనియర్ ప్రజాప్రతినిధులతో కూడిన సుమారు 10 మంది సభ్యుల బృందం ఉదయం 10.30 గంటలకు బోర్డు అధికారులకు వినతిపత్రం అందజేయాల్సి ఉంది.పల్నాడు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు పేరుతో నాగార్జునసాగర్ నుంచి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న సొరంగ నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, నీటి కేటాయింపులు, అంతర్రాష్ట్ర నదీజలాల ఒప్పందాలు, వాటి ప్రభావంపై సమగ్రంగా పరిశీలించాలని బీఆర్ఎస్ నేతలు కోరనున్నారు.

హైదరాబాద్ భవిష్యత్తు తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సాగర్‌లో తగిన నీటి నిల్వలను కాపాడాలని, ఏపీ నిర్మాణాల వల్ల తెలంగాణ నీటి హక్కులకు, తాగునీటి ప్రయోజనాలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని బోర్డుకు విజ్ఞప్తి చేయాలని భావించారు.ఈ నేపథ్యంలో కేఆర్ఎంబీ సమావేశానికి వెళ్లేందుకు హైదరాబాద్ బయలుదేరిన సబితా ఇంద్రారెడ్డి, దాసోజు శ్రవణ్‌లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. మరోవైపు నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హైదరాబాద్ వెళ్తుండగా చిట్యాల వద్ద ఆయన వాహనాన్ని అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.బీఆర్ఎస్ నేతలు మాత్రం తాము ధర్నాలు, నిరసనలు చేపట్టేందుకు కాకుండా చట్టబద్ధంగా కేఆర్ఎంబీకి వినతిపత్రం ఇచ్చేందుకే వెళ్తున్నామని చెబుతున్నారు. నీటి ప్రాజెక్టులపై తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు బోర్డుకు ఫిర్యాదు చేయడాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నాగార్జునసాగర్ నుంచి పల్నాడు వాటర్ గ్రిడ్ పనులు ఆపాలి..

కృష్ణా బోర్డుకు బీఆర్ఎస్ ఫిర్యాదు



నాగార్జునసాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ ప్రాజెక్టు కృష్ణా జలాల వినియోగం, తెలంగాణ నీటి హక్కులకు భంగం కలిగించేలా ఉందని ఆరోపిస్తూ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలోని బీఆర్ఎస్ నాయకుల బృందం సోమవారం హైదరాబాద్‌లోని జలసౌధలో కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్‌ను కలిసి ఫిర్యాదు చేసింది.నాగార్జునసాగర్ నుంచి పల్నాడు ప్రాంతానికి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న పనులకు సరైన అనుమతులు, నీటి కేటాయింపులు లేవని బీఆర్ఎస్ నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం--2014 నిబంధనలకు విరుద్ధంగా ప్రాజెక్టు పనులు చేపడుతున్నారని ఆరోపించారు. కృష్ణా జలాల వినియోగంపై తెలంగాణకు ఉన్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేఆర్ఎంబీపై ఉందని గుర్తుచేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్, నీటి కేటాయింపులు, అనుమతులు, ఇతర సాంకేతిక వివరాలను వెల్లడించాలని కోరారు. అనుమతులు లేకుండా చేపడుతున్న పనుల వల్ల భవిష్యత్తులో తెలంగాణకు కృష్ణా జలాల వినియోగంలో నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలంగాణకు అందించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. కృష్ణా జలాల వినియోగం, నీటి కేటాయింపులు, ప్రాజెక్టు నిర్మాణాలపై పారదర్శకత ఉండాలని కోరారు. తెలంగాణకు కేటాయించిన నీటి వాటాకు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కేఆర్ఎంబీ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు.నాగార్జునసాగర్ పరిధిలో చేపడుతున్న పనులపై బోర్డు తక్షణమే స్పందించి పరిశీలన జరపాలని, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నట్లు తేలితే వాటిని నిలిపివేయాలని కోరారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం, కృష్ణా బోర్డు సమన్వయంతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

భారీ డిస్కౌంట్ల పేరుతో సైబర్ మోసాలు.. పోలీసుల హెచ్చరిక



హైదరాబాద్, నవంబరు 23 బ్లాక్ ఫ్రైడే, ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్లపై అప్రమత్తంగా ఉండాలని టీజీసీఎస్‌బీ అధికారులు (TGCSB) అలర్ట్ చేశారు. ఆన్‌లైన్ షాపింగ్ మోసాలపై ప్రజలను హెచ్చరించారు. బ్లాక్ ఫ్రైడే సేల్ సందర్భంగా సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయని వెల్లడించారు. భారీ డిస్కౌంట్లు, ఆకర్షణీయమైన ఆఫర్ల పేరుతో సైబర్ నేరగాళ్లు అమాయకులకు వల వేస్తున్నారని తెలిపారు. నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని వెల్లడించారు.సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను అసలు క్లిక్ చేయొద్దని టీజీసీఎస్‌బీ అధికారులు సూచించారు. గుర్తింపు లేని వెబ్‌సైట్లలో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను నమోదు చేయొద్దని హెచ్చరించారు. OTP, UPI PIN, CVV వంటి బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. అనుమానాస్పద కోడ్‌లను స్కాన్ చేయొద్దని హెచ్చరించారు. ఆఫర్ల పేరుతో ముందస్తు చెల్లింపులు చేయడంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నమ్మకమైన ప్లాట్‌ఫామ్‌లలోనే ఆన్‌లైన్ షాపింగ్ చేయాలని టీజీసీఎస్‌బీ అధికారులు సూచించారు.

యలహంక ఇంట్లోకి వెళ్లవద్దని కోర్టు ఉత్తర్వులు



అమరావతి: బెంగళూరు కేంద్రంగా చంద్రబాబు నాయుడు రాజకీయ వికృత క్రీడకు తెరతీశారు. యలహంక ఇంట్లోకి వెళ్లవద్దని కోర్టు స్పష్టంగా ఉత్తర్వులు ఇచ్చినా, వాటిని ధిక్కరించి షర్మిల ముందుకు వెళ్లేలా పక్కా కుతంత్రం నడిపించారు. తనది కాని ఆస్తిలోకి వెళ్లి వివాదం రేకెత్తించడమే లక్ష్యంగా.. సాక్ష్యాత్తు కోర్టు ఉత్తర్వులనే లెక్క చేయక వెళుతున్న షర్మిలకు కర్ణాటకలోని పోలీసులు ఆ ఉత్తుర్వుల గురించి స్పష్టంగా వివరించారు. వాస్తవానికి కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. యలహంక ఇంటికి వెళ్లకూడదని సూచించింది అక్కడి పోలీసులే.

అయితే ఏపీ నుంచి పోలీసులను తీసుకెళ్లిన షర్మిల.. జగన్ నివాసమైన యలహంక వద్దకు చేరుకునేందుకు సిద్ధపడగా.. కోర్టు ఆదేశాల గురించి మరోమారు వివరించిన కర్ణాటక పోలీసులు.. ఆమె బస చేయనున్న లీలా ప్యాలెస్ హోటల్‌కు పంపించారు. సరిగ్గా ఇక్కడే చంద్రబాబు తన కుటిల నీతిని మరోమారు ప్రదర్శించారు. బాబు ఆలోచనల మేరకు ఎల్లో మీడియా విషం చిమ్ముతూ ఆదివారం ఆ పనిని నిరాటంకంగా కొనసాగించింది. ఉన్నవీ లేనివీ పోగేసి అబద్దాలు, మోసాలు, అభూత కల్పనలతో తోచిన కథలన్నీ అలవోకగా అల్లేసింది. అనేక కథలను పోగేసి తమ నాటకాన్ని రక్తి కట్టించాలని చూసింది. షర్మిల, విజయమ్మ కంటతడి పెట్టారని గగ్గోలు పెట్టింది. పసుపు కామెంటేటర్లు, యాంకర్లు అవే అబద్దాలపై రకరకాల కామెంట్లు చేసి నోటి దురద తీర్చుకున్నారు.

యలహంక వెళ్లకూడదని చెప్పిందెవరు?

కోర్టు తీర్పు ఉన్నా యలహంకకు వెళ్లాలనుకోవడం.. ముమ్మాటికీ కోర్టు తీర్పును ధిక్కరించడమే. కోర్టు తీర్పు స్పష్టంగా ఉంది కాబట్టే మిమ్మల్ని అటువైపు అనుమతించలేకపోతున్నామని చెప్పింది ఎవరు? ప్రాధేయపడి మరీ షర్మిలకు వివరించింది ఎవరు? కర్ణాటక పోలీసులు. అక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. కర్ణాటక పోలీసులు ఎవరి కంట్రోల్‌లో ఉన్నారు? ఇందులో ఇతరుల ప్రస్తావన ఎక్కడుంది? షర్మిలైనా.. జగనైనా.. సామాన్య పౌరులైనా కోర్టు తీర్పును గౌరవించవలసిందే కదా.. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయస్థానం ఆదేశాలను గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి. ఉల్లంఘిస్తే చట్టప్రకారం శిక్షార్హులౌతారు.

ఈ విషయం తెలియదా చంద్రబాబుకు.. ఆయన కనుసన్నల్లో విషం కక్కుతున్న ఎల్లో మీడియాకు? వెనకాముందూ చూసుకోకుండా యలహంక వెళ్లాలనుకోవడం వెనుక చంద్రబాబు కుతంత్రం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది.. షర్మిల ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు. అసలు షర్మిల వెంట ఉన్న ఏపీ పోలీసులు ఏం చేస్తున్నారు? చంద్రబాబు డైరెక్షన్‌లో కళ్లు మూసుకుని పనిచేయడమేనా..? చట్టం, కోర్టులు, కోర్టు తీర్పుల గురించి వివరించి.. తప్పు చేయకుండా నివారించాల్సిన బాధ్యత లేదా? అంటే చంద్రబాబే వెనుక ఉండి నడిపించారని ఇట్టే స్పష్టమవుతోంది.

తప్పు మీరు చేసి జగన్‌పై రుద్దుతారా?

కోర్టు తీర్పును ఉల్లంఘించేందుకు ప్రయత్నించడం కూడా నేరమే. అది చేసింది మీరు. కోర్టు తీర్పు ఉల్లంఘించడం ఒక తప్పు.. ఏపీ పోలీసులను తీసుకెళ్లడం ఇంకో తప్పు.. చంద్రబాబు డైరెక్షన్‌లో మూర్ఖంగా ముందుకెళ్లాలనుకోవడం మరో తప్పు. కర్ణాటక పోలీసులు ఎంతో మర్యాదగా వివరించారు.. హైవేలో కారు ఆపి మీరు ఇలా చేయకూడదు.. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించకూడదని వివరించారు. అక్కడ జరుగుతున్నది కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నా జగన్‌పై విషం చిమ్మడానికి ఎల్లో మీడియా ప్రయత్నించడం చూస్తే వాళ్ల బరితెగింపు ఏ స్థాయికి చేరుకుందో అర్థమవుతూనే ఉందని విశ్లేషకులంటున్నారు. పోలీసులతో వాగ్వాదం చేస్తుండడం చానెళ్లలో కనిపిస్తున్నా.. కన్నీరు పెడుతున్నట్లు ఎల్లో మీడియా ప్రసారం చేయడం దిగజారుడుతనం కాదా? షర్మిలే కాదు విజయమ్మ కూడా కన్నీరు పెట్టారంటూ జగన్‌పై ద్వేషం రగిలించేందుకు ఎల్లో మీడియా పడరాని పాట్లు పడింది. విజయమ్మ వస్తే ఎవరు అడ్డుకుంటారు? విజయమ్మపై కోర్టు నిషేధాజ్ఞలేవీ లేవే.. ఎవరి ఆస్తో తనదంటూ బహిరంగంగా తప్పుడు ప్రకటనలు చేసిన షర్మిలపైనే కోర్టు నిషేధాజ్ఞలు విధించింది.

తాటిపాక సర్పంచ్ అభ్యర్థిగా ప్రజాభిమానం పొందిన గుండాబత్తుల తాతాజీ

రాజోలు నవంబర్ 23 తాటిపాక సర్పంచ్ అభ్యర్థిగా ప్రజాభిమానం పొందారు గుండాబత్తుల నారాయణస్వామి (తాతాజీ) మిగతా అభ్యర్థులు కంటే ప్రజాభిమానం ఎక్కువ ఉందని ఆయనకే సర్పంచ్ పదవి వరించవచ్చునని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించారు గుండాబత్తుల తాతాజీ హాస్పిటల్ లో ఉన్నా రోగులకు అత్యవసర సమయాలలో గత కొన్ని సంవత్సరాలలో వేల సంఖ్యలో రక్తదానం చేసి రోగుల ప్రాణాలను కాపాడరు తాతాజీ. ఎవరు ఫోన్ చేసిన ఏ ఊరు నుండి ఫోన్ చేసిన వారికీ దాతలను సమకూర్చి రక్తం దానం అందేలా చేసి వారి హృదయాలను గెలిచారు తాతాజీ. ఈ నెల 26 వ తేదీన జరుగబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికలలో తాటిపాక ప్రజలు హృదయాలు కూడా గెలుస్తారు అని స్థానికులే పేర్కొంటున్నారు. ఎంతో సేవ తత్వం కలిగిన గుండాబత్తుల తాతాజీ ని సర్పంచ్ గా ఎన్నుకోవటం చాలా ముఖ్యమని డీసీఎం పవన్ కళ్యాణ్ పంచాయతీ రాజ్ శాఖ



మంత్రి కావటంతో తాతాజీని పేరు పెట్టి పిలిచే అంత చనువు ఉన్నా తాతాజీని గెలిపిస్తే తాటిపాకకు నిధులు వస్తాయని అభివృద్ధి జరుగుతుందని తాటిపాక ప్రజలు అంటున్నారు. అవసరం అని అడిగిన వారికీ నో చెప్పటం ఆయనకు తెలియదు. ఆయా అనారోగ్య సమస్యలలో ఉన్నావారికీ కష్టకాలంలో నేనున్నాను అని అండగా ఉన్నారు. పిలిస్తే పలికే వ్యక్తిగా ప్రజలు హృదయాలలో స్థానం సంపాదించారు. ఇదే ఆయనకు 26 వ తేదీన జరుగబోయే ఎన్నికలలో ఓట్లువేసి గెలుపు తెస్తుంది అంటున్నారు స్థానిక ప్రజలు. గుండాబత్తుల తాతాజీ ఎన్నికలు గుర్తు కత్తెర ప్రజలు ఓటు వేసి గెలిపించి తాటిపాక అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గుండాబత్తుల తాతాజీ తాటిపాక ప్రజలను కోరారు. తాటిపాక సర్పంచ్ అభ్యర్థిగా తాతాజీ అయితేనే బాగుంటుంది అనే అభిప్రాయం ప్రజల్లో కూడా ఉంది ఆయనే ఎక్కువ ప్రజాభిమానం పొందారని గెలుపు ఆయననే వరిస్తుందని తాటిపాక గ్రామ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

పైడిమెట్ట 10వ వార్డ్ మెంబర్

ప్రచారంలో కొప్పాక జవహర్



తాళ్లపూడి 23 నవంబర్ ఎ తాళ్లపూడి మండలం ప్రక్కలంక పంచాయతీ లో గల పదో వార్డ్ మెంబర్గా కొప్పాక వీరాస్వామి తనయుడు కొప్పాక జవహర్ విజయానంద కుమార్ పోటీ చేయుచున్నారు ఇందులో భాగంగా నేడు పైడిమెట్ట గ్రామం పదో వార్డులో ఇంటింటికి ప్రచారం

చేస్తూ కుక్కర్ గుర్తుకే ఓటు వేయండి అని ఓటర్లను వినయపూర్వకంగా అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మహిళలు యువకులు పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు.

రాజోలు సర్పంచ్ అభ్యర్థిగా

ప్రజల మనిషి పామర్తి రమణ రాజోలు



నవంబర్ 23: రాజోలు సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల మనిషి పామర్తి రమణ కే ప్రజాభిమానం ఎక్కువ ఉందని ఆయనకే సర్పంచ్ పదవి వరించవచ్చునని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పామర్తి రమణ గత కొన్ని సంవత్సరాలనుండి హోటల్ నిర్వహిస్తూ వ్యాపార లాభాలు చూసుకుంటూనే పేదలనేకులకు అన్నం పెట్టారు. అడిగిన వారికీ నో చెప్పటం ఆయనకు తెలియదు. ఆయా సమస్యలు ఉన్నావారికీ కష్టకాలంలో నేనున్నాను అని అండగా ఉన్నారు. ప్రస్తుతం రాజోలు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పదవిలో కొనసాగుతున్నారు. పిలిస్తే పలికే వ్యక్తిగా ప్రజలు హృదయాలలో స్థానం సంపాదించారు ఇదే ఆయనకు 26 వ తేదీన జరుగబోయే ఎన్నికలలో ఓట్లు తెస్తుంది అంటున్నారు పరిశీలకులు. పామర్తి రమణ ఎన్నికలు గుర్తు ఉంగరం రావటంతో సెంటిమెంట్ గా కూడా పామర్తి రమణ గెలుస్తారు అనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు రాజోలు ప్రజలు. ఇటీవల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిషత్ మొదటి చైర్మన్ అయిన గొల్లపల్లి అమూల్య రాజోలులో సమావేశం ఏర్పాటు చేసి ఉంగరం గుర్తుకే ఓటు వేయాలని రాజోలు ప్రజలకు పిలుపునిచ్చారు జిల్లా పరిషత్ చైర్మన్ మద్దత్తు కూడా పామర్తి రమణకు ఉండటంతో రాజోలు అభివృద్ధికి పామర్తి రమణను గెలిపించుకోవాలనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. చాలా మంది ఆశవాహులు రాజోలు సర్పంచ్ గా నామినేషన్ వేసినప్పటికి వారికంటే పామర్తి రమణ ఎక్కువ ప్రజాభిమానం పొందారని గెలుపు ఆయననే వరిస్తుందని రాజోలు ప్రజలు పేర్కొంటున్నారు.

పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, నవంబర్:23

జిల్లాలోని 8 మండలాల్లో జరగనున్న ఫేజ్-1 గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తి స్థాయిలో నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి డీఎస్పీలు, సీఐలు మరియు ఎస్.హెచ్.ఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన ఫేజ్-1 పంచాయతీ ఎన్నికల ముందస్తు భద్రతా ఏర్పాట్లపై సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ అధికారులకు చేసిన ప్రధాన దిశానిర్దేశాలు:

పటిష్ట బందోబస్తు మరియు బలగాల మోహరింపు:ఏకగ్రీవమైన పంచాయతీలు పోను, మొత్తం 8 మండలాల్లోని 353 పోలింగ్‌లొకేషన్లలో (71 అతి సమస్యాత్మక, 108 సమస్యాత్మక, 174 సాధారణ) పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి.

అతి సమస్యాత్మక ప్రాంతాల్లో 1+4, ఇతర అతి సమస్యాత్మక ప్రాంతాల్లో 1+2, సమస్యాత్మక ప్రాంతాల్లో 1+1, సాధారణ ప్రాంతాల్లో ఒక పోలీసు సిబ్బందితో స్టాటిక్ బందోబస్తు ఏర్పాటు చేయాలి.జిల్లా వ్యాప్తంగా 95 రూట్ మొబైల్ బృందాలు (ఎస్సై/ఏఎస్సై + ఇద్దరు సిబ్బంది) నిరంతరం పర్యవేక్షించాలి.

ప్రతి మండలానికి కనీసం 3 ఫ్లైకింగ్ ఫోర్సులు (ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలో) మరియు ఒక స్పెషల్ ఫ్లైకింగ్ ఫోర్స్ (డీఎస్పీ స్థాయి అధికారి) అందుబాటులో ఉంటాయి. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అదనపు ఎస్పీ మరియు ఎస్పీ ఆధ్వర్యంలో రిజర్వ్ బలగాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు.వాహనాల్లో పి.ఎ. సిస్టమ్స్, సైరన్లు మరియు లాఠీలు తప్పనిసరి:

ప్రతి రూట్ మొబైల్ మరియు ఫ్లైకింగ్ ఫోర్స్ వాహనంలో 100 శాతం పి.ఎ. సిస్టమ్ (మైక్, లౌడ్ స్పీకర్), సైరన్ మరియు తగినన్ని లాఠీలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.ఎక్కడైనా వీటి ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న చోట్ల బాడీ-ఓర్న్ కెమెరాలను వినియోగించాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత & కమ్యూనికేషన్:

ప్రహరీ గోడలు (బౌండరీ వాల్స్) లేని పోలింగ్ కేంద్రాల వద్ద ఎంపీడీఓ, ఎంఆర్ఓలతో సమన్వయం చేసుకుని ఎన్నికలకు ముందే తాత్కాలిక ఫెన్సింగ్ లేదా బారికేడింగ్ పూర్తి చేయించాలి.

సిగ్నల్ సమస్యలు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, పోలింగ్ రోజున ప్రతి గంట/రెండు గంటలకు సమాచారం అందేలా కమ్యూనికేషన్ వ్యవస్థను పక్కాగా సిద్ధం చేసుకోవాలి.

రౌడీషీటర్లు మరియు సమస్యాత్మక వ్యక్తులపై నిఘా:

రౌడీషీటర్లు, బైండోవర్ అయిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలి. ఓటు వేసిన అనంతరం వారు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో తిరగకుండా కట్టడి చేయాలి.

గుంపుల నియంత్రణ & ఓట్ల లెక్కింపు భద్రత:

పోలింగ్ కేంద్రాలకు 100 నుండి 200 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులుగా చేరకుండా, ఓటు వేసిన వెంటనే వెళ్లిపోయేలా పి.ఎ. సిస్టమ్స్ ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి.

పోలింగ్ జరిగిన రోజే ఓట్ల లెక్కింపు కూడా ఉంటుంది కాబట్టి, కౌంటింగ్ సమయంలో కేంద్రాల బయట ఎటువంటి గుంపులు చేరకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి.

మద్యం మరియు బెల్ట్ షాపులపై ఉక్కుపాదం:

ఎన్నికలకు 48 గంటల ముందు నుండే మద్యం దుకాణాలను పూర్తిగా మూసివేయించాలి.

పలాస మున్సిపాలిటీలో కొత్త పాలకవర్గం కొలువుదీరింది!

- చైర్‌పర్సన్‌గా వజ్జ గంగాభవాని ప్రమాణ స్వీకారం.. 36 మంది కౌన్సిలర్లతో బాధ్యతల స్వీకరణ
- ఎమ్మెల్యే గౌతు శిరీష సమక్షంలో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం.. హాజరైన కూటమి నాయకులు, కార్యకర్తలు



పలాస, నవంబర్ 23:శ్రీకాకుళం జిల్లా పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం కొలువుదీరింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో విజయం సాధించిన చైర్‌పర్సన్, కౌన్సిలర్లు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. పలాస మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జనగణమన జాతీయ గీతాలాపనతో ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా నూతన చైర్‌పర్సన్ వజ్జ గంగాభవానితో ప్రొసీడింగ్ ఆఫీసర్, పలాస మండల విద్యాశాఖ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపాలిటీలోని 36 వార్డులకు ఎన్నికైన కౌన్సిలర్లతో ఒక్కొక్కరిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఘట్టం చైర్‌పర్సన్‌కు అధికారిక బాధ్యతలు అప్పగించడం. ఎమ్మెల్యే గౌతు శిరీష స్వయంగా వజ్జ గంగాభవానిని ఆమెకు కేటాయించిన చైర్‌పర్సన్ కుర్చీలో ఆసీనులను చేశారు. ఈ సందర్భంగా గంగాభవాని భావోద్వేగానికి గురయ్యారు. తనపై నమ్మకం ఉంచి ఈ స్థాయికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే గౌతు శిరీషకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలో చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని భావోద్వేగం వ్యక్తం చేశారు.నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంతో పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీలో మరో కొత్త పాలనా అధ్యాయం ప్రారంభమైంది. రాజకీయాలకు అతీతంగా పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నూతన చైర్‌పర్సన్, కౌన్సిలర్ల ముందున్న ప్రధాన బాధ్యతగా నిలుస్తోంది.

మున్సిపల్ చైర్మన్ నూతన పాలకవర్గానికి మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అభినందనలు



నరసాపురం నవంబర్ 23 ఎకూటమి ప్రభుత్వంలో నరసాపురం మున్సిపాలిటీపై ఘనవిజయం సాధించి, నూతనంగా ఎన్నికైన చైర్మన్ కొత్తపల్లి శైలజా జానకిరామ్ కి మరియు పాలకవర్గానికి నరసా పురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు సభాస్థలికి వచ్చి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన శ్రీమతి కొత్తపల్లి శైలజ జానకిరామ్ కి, వైస్ చైర్మన్లుగా ఎన్నికైన కాగిత వెంకటేశ్వరరావు కి, శ్రీమతి తిరుమని శశిదేవి కి మరియు ఈ ఎన్నికల్లో విజయం సాధించిన 36 మంది కౌన్సిలర్లకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ కొత్తపల్లి శైలజా జానకిరాములకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టారని పేర్కొన్నారు. నూతన పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ నరసాపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వ సహకారంతో పట్టణ రూపురేఖలు మారుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

జర్నలిస్టు నుంచి ప్రజాప్రతినిధిగా..

18వ వార్డు కౌన్సిలర్‌గా నాగార్జున

పలాస జర్నలిస్ట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడికి ప్రజా సేవలో మరో బాధ్యత.. ప్రమాణస్వీకారంతో కొత్త ప్రస్థానం

పలాస, నవంబర్ 23 :జర్నలిజం రంగంలో ప్రజా సమ స్యలపై తనదైన గొంతుక వినిపించిన చెరుకుపల్లి నాగా ర్జున (నేతాజీ) ఇప్పుడు ప్రజాప్రతి నిధిగా మరో కొత్త ప్రస్థానాన్ని ప్రారంభి ంచారు. పలాస--కాశీబుగ్గ



మున్సిపాలిటీలోని 18వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికైన ఆయన నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు.పలాస--కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వజ్జ గంగాభవాని ప్రమాణస్వీకారం చేయగా, అనంతరం నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో అధికారులు ప్రమాణం చేయించారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 36 వార్డులకు గాను కూటమి అభ్యర్థులు 32 స్థానాల్లో విజయం సాధించడంతో పాటు చైర్మన్ పీఠాన్ని సైతం కైవసం చేసుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నలుగురు అభ్యర్థులు మాత్రమే విజయం సాధించారు. ఈ నేపథ్యంలో 18వ వార్డు నుంచి గెలుపొందిన చెరుకుపల్లి నాగార్జున ప్రత్యేక గుర్తింపు పొందారు.

మామునూర్ పోలీస్ స్టేషన్‌లో
ఈస్ట్ జోన్ డిసీపీ వార్షిక తనిఖీ





వరంగల్ వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ డిసీపీ అంకిత్ కుమార్, ఐపీఎస్ సోమవారం మామునూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భ ంగా పోలీస్ అధికారులు డిసీపీకి పూల మొక్క అందించి స్వాగతం పలకగా, సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు.

వార్షిక తనిఖీలో భాగంగా మామునూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, రిజిస్టర్లు, కేసుల వివరాలను డిసీపీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారి విధులు, బాధ్యతలు, పనితీరుపై వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డిసీపీ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ గౌరవ వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఐపిఎస్ గారి సూచనలను పాటిస్తూ విదులు నిర్వహించాలని అధికారులను, సిబ్బందికి ఆదేశించారు.ముఖ్యంగా యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా నిరంతరం నిఘా ఉంచాలని, గంజాయి వినియోగం, విక్రయాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని మామునూర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మామునూర్ ఏసీపీ వెంకటేష్ , మామునూర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ.లు నిసార్ పాషా, హరిశంకర్, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రొబేషనరీ డీఎస్పీలకు
పోలీస్ విధులపై దిశానిర్దేశం చేసిన.
వరంగల్ సీపీ ఎన్.శ్వేత, ఐపీఎస్.



వరంగల్ ఇటీవల డీఎస్పీల నియామకాల్లో ఎంపికైన వారిలో ఐదుగురు ప్రొబేషనరీ డీఎస్పీలు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 24 వారాల పాటు నిర్వహించనున్న ప్రాక్టికల్ శిక్షణలో భాగంగా సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సీపీ ప్రొబేషనరీ డీఎస్పీలతో మాట్లాడి, శిక్షణ కాలాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పోలీస్ శాఖ పనితీరుపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పోలీస్ స్టేషన్ల నిర్వహణ, నేరాల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణ, పోలీస్ పరిపాలన, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలను క్షేత్రస్థాయిలో నేర్చుకోవాలని దిశానిర్దేశం చేశారు.పోలీస్ అధికారి విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ, పారదర్శకత అత్యంత ముఖ్యమని, చట్ట పరిధిలో పనిచేస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను ఓపికగా విని సత్వర పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

ప్రజలకు పోలీస్ శాఖపై నమ్మకం, భరోసా కల్పించే విధంగా ప్రతి అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, శిక్షణ సమయంలో నేర్చుకున్న అంశాలను భవిష్యత్తులో విధి నిర్వహణలో ఆచరణలో పెట్టాలని సీపీ సూచించారు.సీపీని కలిసిన ప్రొబేషనరీ డీఎస్పీలలో ధారావత్ సభిత, పల్లేటి సాయి ప్రత్యూష్ రెడ్డి, బుషిరెడ్డి శంతన్ కుమార్ రెడ్డి, రావిరాల యశశ్వినీ, జేరిపోతుల ఆంజనేయులు ఉన్నారు.

చిన్న జీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్న.
గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.



వరంగల్ . ఆలయంలో గజస్తంభ ప్రారంభం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ'చిన్న జీయర్ స్వామి వరంగల్ చౌరస్తా లోని గీతా భవన్ గుడిలో ప్రత్యేక పూజలు చేసి గజ స్తంభాన్ని ఎత్తారు అనంతరం ఆలయ పూజారులు రంగనాథ చారి శ్రీను గోపాల్ స్వామి నరసింహమూర్తి పూజారితో ప్రత్యేక పూజలు చేసినారు అనంతరం గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి చిన్న జీయర్ స్వామిగ ఆశీస్సులు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు తో పాటు గుండా సతీష్ బచ్చు రాధాకృష్ణ బచ్చు మురళీకృష్ణ, యాద రాజేంద్రప్రసాద్ ,వేముల శ్రీరాములు, అక్కినపల్లి రాము, సూర్యదేవర కృష్ణ, ఇంద్ర, నాగ బండి పద్మ, కొండూరు నిర్మల తదితరులు పాల్గొన్నారు.

మూర్మూర్‌లో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి.. ఆరుగురు అరెస్ట్..!!

ఆరు సెల్‌ఫోన్లు, రూ.4 వేల నగదు స్వాధీనం..

అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ఉక్కుపాదం..

అంతర్గాం ఎస్ఐ టి. ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ఆకస్మిక దాడి..

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 23: గ్రామీణ ప్రాంతాల్లో చట్టవిరుద్ధ కార్యకలా పాలకు అడ్డుకట్ట వేసేందుకు అంతర్గాం పోలీసులు ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మూర్మూర్ గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించి ఆరుగురిని అరెస్ట్ చేశారు.

అంతర్గాం ఎస్ఐ టి. ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో పోలీసులు పక్కా సమాచారంతో మూర్మూర్ గ్రామంలోని పేకాట స్థావరంపై ఆకస్మికంగా దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఆరు సెల్‌ఫోన్లతో పాటు రూ.4 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు తావులేదు!

గ్రామాల్లో పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, గ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే



చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాల సమాచారం తెలిస్తే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

దాడిలో పాల్గొన్న పోలీసు సిబ్బంది

ఈ దాడిలో ఎస్ఐ టి. ఉదయ్ కిరణ్‌తో పాటు కానిస్టేబుళ్లు అచ్చే శ్రీకాంత్, మారం సంతోష్, కత్తర్ల నాగరాజు, మహేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పై బండి సంజయ్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనం

– ప్రజాస్వామ్యంపై మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదు..

డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేష్

కరీంనగర్ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ కరీంనగర్ పర్యటన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కరీంనగర్ డీసీసీ అధికార ప్రతినిధి అనంతుల రమేష్ అన్నా రు. ప్రజాస్వామ్య పరిరక్షణ గురించి మాట్లాడుతున్న బీజేపీ నాయకులు ముందుగా ప్రజాస్వామ్య విలువలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికారు. ఎన్నికల ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షాలకు ఉన్న రాజ్యాంగబద్ధమైన హక్కు అని గుర్తుచేశారు. ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సి ంది పోయి, విమర్శించే వారిపై వ్యక్తిగత ఆరోప ణలు చేయడం బీజేపీ నాయకుల రాజకీయ దిగజా రుడుతనానికి నిదర్శనమనివిమర్శిం చారు.కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించడంతో పాటు రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య బలోపేతం కోసం నిరంతరం పోరాడిన చరిత్ర కలిగిన పార్టీ అని పేర్కొన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి ప్రజాస్వామ్యం గురించి బీజేపీ నేతలు పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారంపై



సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలకు వివరించాలని సవాల్ విసిరారు.

కరీంనగర్ గడ్డపై "జై శ్రీరాం" గర్జన

జై శ్రీరాం, జై మోదీ నినాదాలతో దద్దరిల్లిన కరినగరం

కరీంనగర్ ప్రతినిధి

భారతీయ జనతా పార్టీ తెలంగాణ శాఖ నాయకత్వంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో నిర్వహించిన "మహా పాదయాత్ర" గ్రాండ్ సక్సెస్ అయ్యింది. మహా పాదయాత్ర షెడ్యూల్ 3 రోజుల ముందే ఫిక్స్ అయినప్పటికీ, తక్కువ టైంలో ఊహించని విధంగా జనం, కార్యకర్తలు తరలి రావడంతో బీజేపీ శ్రేణులు, పోలీస్, రాజకీయ వర్గాలు ఆశ్చర్యపోతున్నాయి. కరీంనగర్ గాంధీ చౌక్ నుండి వైశ్యా భవన్, రాజీవ్ చౌక్, టవర్ సర్కిల్, శాస్త్రీరోడ్ మీదుగా కమాన్ సెంటర్ దాకా జనం తండోపతండాలుగా తరలి వచ్చారు. ఇసుకేస్తే రాలనంతగా ఆ ప్రాంతమంతా జన సంద్రమైంది. జన ప్రభంజాన్ని చూసిన నితిన్ నబిన్ వారితో కలిసి అడుగులో అడుగు వేస్తూ 1 గంట 45 నిమిషాల్లో దాదాపు 2 కి.మీల మేరకు మహా పాదయాత్ర చేశారు. కమాన్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను ఎగరేసి మహా పాదయాత్ర గ్రాండ్ సక్సెస్ అయ్యిందంటూ ముగించారు.

దేశవ్యాప్తంగా 'సర్' కు మద్దతుగా 40 ప్రాంతాల్లో 'మహా పాదయాత్ర'లు నిర్వహించాలని బీజేపీ





జాతీయ నాయకత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా హైదరాబాద్ సహా 13 చోట్ల మహా పాదయాత్రలు నిర్వహించింది. అయితే ఇప్పటి వరకు జరిగిన అన్ని మహా పాదయాత్రల్లోకెల్ల కరీంనగర్ లో నిర్వహించిన మహా పాదయాత్ర టాప్ లో నిలిచిందని బీజేపీ నాయకులు, పరిశీలకులు చెబుతున్నారు. మహా పాదయాత్రలో ప్రజా స్పందన, కార్యకర్తల జోష్ ను చూసిన నితిన్ నబిన్ సైతం ఆనందం వ్యక్తం చేస్తూ



కేంద్ర మంత్రి బండి సంజయ్ ను ఆలింగనం చేసుకోవడం గమనార్హం.

ఇగ కరీంనగర్ గడ్డ కాషాయ అడ్డా అని కాషాయ సైన్యం మరోసారి నిరూపించింది. మహా పాదయాత్రకు స్వచ్ఛందంగా తండోపతండాలుగా కాషాయ సైనికులు తరలి వచ్చి జై శ్రీరాం... జై శ్రీరాం అంటూ గర్జించారు.

జై మోదీ, జైజై నితిన్, జైజై బండి సంజయ్, జైజై రామచంద్రరావు అంటూ నినాదాలతో హోరెత్తిం చారు. సాధారణ ప్రజలు సైతం సర్ కు మద్దతుగా తరలిరావడం విశేషం. ఇసుకేస్తే రాలనంతగా మహా పాదయా త్రకు తరలివచ్చిన జనం, కాషాయ కార్యకర్తలతో కరీంనగర్ జన సంద్రమైంది. కరీంనగర్ చరిత్రలో ఎన్నోసార్లు రాజకీయ పార్టీలు పాదయాత్ర చేసిన సందర్భాలున్నాయి. కానీ బండి సంజయ్ చేపట్టిన 'మహా పాదయాత్ర' హైలైట్ గా నిలిచింది. రికార్డ్ స్రుష్టించింది.

కులవృత్తిదారుల ఆర్థిక అభ్యున్నతే
కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
ముస్లిం -- తురక కాశీ లబ్ధిదారులకు పనిముట్లు పంపిణీ చేసిన.

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి .

వరంగల్ సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు మండలం హౌజ్ బుజుర్గ్ గ్రామం, నడికూడ మండలం కౌకొండ గ్రామాలకు చెందిన మొత్తం 23 మంది ముస్లిం -- తురక కాశీ కులవృత్తిదారులకు కల్పన పనిము ట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ.. కులవృత్తులను నమ్ము కొని జీవనం సాగి స్తున్న నిరుపేద కుటుంబాలకు ఆధునిక పనిముట్లు అందించడం ద్వారా వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరచి, ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరి ఆర్థిక పురోగతికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ, అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని అన్నారు. ప్రభుత్వం అందించిన పనిముట్లను లబ్ధిదారులు సద్వినియో



గం చేసుకొని తమ వృత్తిలో మరింత అభివృద్ధి సాధించాలని సూచించారు.మీవీజు పథకం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సూక్ష్మ, చిన్న, మధ్యత రహా పరిశ్రమల అభివృద్ధితో పాటు నిరుపేదలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తున్నాయని తెలిపారు.

హైదరాబాద్ మెట్రోకు కేంద్రం షాక్..

ఐఆర్ఎఫ్‌సీ రుణం సంగతి తెలియదన్న అశ్వినీ వైష్ణవ్



న్యూఢిల్లీ, నవంబర్ 23: హైదరాబాద్ మెట్రో ఫేస్-2పై కేంద్రం మాటమార్చింది. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు ఆర్థిక సహకారం తన పరిధిలోకి రాదని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. మెట్రో రెండోదశకు ఐఆర్ఎఫ్‌సీ ఇస్తానన్న రుణం సంగతి తనకు తెలియదని తెలిపారు. హైదరాబాద్ మెట్రో ఫేస్-2 రుణాల కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. పలుసార్లు అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి మెమోరాండంలు అందజేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ మెట్రో రెండోదశకు అనుమతులు, నిధులు ఇవ్వాలంటూ అశ్వినీ వైష్ణవ్‌ను కిషన్ రెడ్డి ప్రత్యేకంగా కలిసి మరీ విజ్ఞప్తి చేశారు. ఐఆర్ఎఫ్‌సీ నిధుల వ్యవహారంలో అశ్వినీ వైష్ణవ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి కలిశారు. అయితే ఈరోజు (సోమవారం) మీడియాతో జరిగిన ఇష్టాగోష్టిలో... హైదరాబాద్ మెట్రో, ఐఆర్ఎఫ్‌సీ ఆర్థిక సహకారం విషయాలేవి తనకు తెలియదని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. వచ్చే ఏడాది మే లో బుల్లెట్ ట్రైన్ ట్రయల్ రన్ జరుగుతుందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. దాదాపు 50 కిలోమీటర్ల దూరంలో ట్రాక్, విద్యుదీకరణ పనులు పూర్తి అయినట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో బులెట్ రైలు కోచ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు.

బులెట్ ట్రైన్ 250 కి.మీ వేగంతో నడవనుందన్నారు. అహ్మదాబాద్, ముంబై మధ్య బులెట్ ట్రైన్ కారిడార్ నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు. ఈ కారిడార్‌లో సూరత్, బిలిమోరా సెక్షన్‌లో 50 కిలోమీటర్ల మేర రైలు కారిడార్ పూరైనట్లు తెలిపారు. ఇదే వేగంతో అన్ని సెక్షన్‌లలో పనులు వేగంగా పూర్తి చేయనున్నామని చెప్పారు. 2029 నాటికి బులెట్ ట్రైన్ థానే వరకు చేరుతుందని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

ప్రజల ఆదరణతో విజయవాడలో
కూటమి ఘన విజయం

ఎంపీ కేశినేని శివనాథ్



విజయవాడ, నవంబర్ 23: నగర మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ప్రమాణ స్వీకారోత్సవానికి ఎంపీ కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. ప్రజల ఆదరణతో కూటమి ఘన విజయం సాధించిందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడలో మొదట మేయర్‌గా వంగవీటి రాధాకృష్ణ ప్రమాణస్వీకారం చేశారని.. అనంతరం కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేశారని చెప్పారు. డిప్యూటీ మేయర్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని తెలిపారు. చెన్నుపాటి కాంతిశ్రీనీ డిప్యూటీ మేయర్‌గా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. ఇంతటి భారీ విజయం సాధించడం వెనుక కూటమి కృషి ఉందని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఆశీర్వదించారన్నారు.

ఎన్నికైన సభ్యులు అందరూ విజయవాడ నగర అభివృద్ధికి కృషి చేస్తారని ఎంపీ తెలిపారు. విజయవాడకు పూర్వ వైభవం తీసుకువస్తారని.. అందరి ఆధ్వర్యంలో ముందుకు తీసుకువెళతారన్నారు. చెన్నుపాటి కాంతిశ్రీ కుటుంబం పార్టీకి చాలా సేవ చేసిందని చెప్పారు. వైసీపీ అరాచక పాలనలో వారి భర్త కన్ను పోయిందని అన్నారు. వీరోచితంగా పోరాడిన కుటుంబానికి డిప్యూటీ మేయర్ ఇవ్వాలని నిర్ణయించామని.. వారి కుటుంబ ధైర్యసాహసాలకు మెచ్చుకుని సీఎం చంద్రబాబు డిప్యూటీ మేయర్ ఇచ్చారని వివరించారు.

ప్రతి సమస్యను పరిష్కరిస్తాం: మేయర్ వంగవీటి రాధాకృష్ణ

అంబేద్కర్ కళావేదికలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగిందని.. అంబేద్కర్ పాదాల చెంత ప్రమాణ స్వీకారం చేయడం సంతోషంగా ఉందని మేయర్ వంగవీటి రాధాకృష్ణ అన్నారు. ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని మేయర్ తెలిపారు. డిప్యూటీ మేయర్‌గా ఎన్నుకున్న అందరికీ చెన్నుపాటి కాంతి శ్రీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్పొరేషన్‌లో ఉన్న అవసరాలను మేయర్‌తో కలిసి గుర్తిస్తామన్నారు. అందరినీ కలుపుకుని తనవంతు తోడ్పాటు అందిస్తానని చెన్నుపాటి కాంతి శ్రీ వెల్లడించారు.

పశ్చిమ బెంగాల్ కేబినెట్ సంచలన నిర్ణయం..

రాష్ట్రం పేరు మార్పునకు తీర్మానం..



కోల్‌కతా, నవంబర్ 23: పశ్చిమ బెంగాల్ పేరు మార్పు ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రం పేరును ప్రస్తుతం ఉన్న 'పశ్చిమ బెంగాల్' (ఔవర్ దీవఅస్త్రుశ్రీ)కు బదులుగా 'పశ్చిమ్ బంగా' (్రఖంఎష్ట్రఅఎ దీుఅస్త్రు)గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇంగ్లీషులోనూ 'ఔవర్ దీవఅస్త్రుశ్రీ'కు బదులుగా ్రఖంఎష్ట్రఅఎ దీుఅస్త్రు' అనే పేరునే ఉపయోగించాలని ప్రతిపాదించింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి సువేందు అధికారి సోమవారం వెల్లడించారు

కోల్‌కతాలో ఈరోజు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎం సువేందు అధికారి తెలిపారు. డిసెంబర్ 4 నుంచి 14 వరకు జరగనున్న అసెంబ్లీ శీతాకాల సమావేశాల సందర్భంగా ఈ ప్రతిపాదనను సభ ముందుకు తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. 1947లో దేశ విభజన సందర్భంగా జరిగిన బెంగాల్ విభజన చారిత్రక పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. బెంగాలీ భాషలో ఇప్పటికే 'పశ్చిమ్ బంగా' అనే పేరు వాడుకలో ఉందని, ఇకపై ఆమోదం పొందినంత మాత్రాన రాష్ట్రం పేరు వెంటనే మారదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రం పేరును అధికారికంగా మార్చాలంటే పార్లమెంట్‌లో చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేయాలి. రాష్ట్ర శాసనసభ అభిప్రాయాన్ని తీసుకున్న అనంతరం కేంద్ర ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టాల్సి ఉంటుంది.

పార్టీ ఫిరాయింపుల చట్టంపై కేంద్రం, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు



ఢిల్లీ, నవంబరు 23 పార్టీ ఫిరాయింపుల చట్టం సంస్కరణలపై సుప్రీంకోర్టులో ఈరోజు (సోమవారం) విచారణ జరిగింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి న్యాయస్థానం నోటీసులను జారీచేసింది. కేంద్ర న్యాయశాఖ, పార్లమెంటరీ అఫైర్స్ మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది. పార్టీ ఫిరాయింపుల చట్టం, రాజ్యాంగంలోని పదో షెడ్యూల్‌లో సమగ్ర సంస్కరణలు తీసుకురావాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (్రఎూ)పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

బిస్లరీ వాటర్ సురక్షితం.. సంస్థ కీలక ప్రకటన

పిటిషనర్ ఎ. సేతు తరఫున న్యాయవాదులు ఆర్. సతీశ్ కుమార్, జతిన్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఎన్నికైన ప్రతినిధులు అనర్హత కేసులను తప్పించుకోవడానికి వ్యూహాత్మక రాజీనామాలు చేస్తున్నారని పిటిషనర్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. అనర్హత విచారణ పెండింగ్‌లో ఉన్నప్పుడు లేదా రాబోతున్నప్పుడు రాజీనామా చేసి, పదో షెడ్యూల్ నిబంధనలను తప్పించుకోవడం, రాజకీయ పునర్‌వ్యవస్థీకరణలకు దారితీయడం, అసెంబ్లీల సంఖ్యాబలాన్ని మార్చడం జరుగుతోందని పిటిషనర్ తెలిపారు.

పిటిషనర్ అభ్యర్థనలివే..

అనర్హత కేసులు పెండింగ్‌లో ఉన్నప్పుడు రాజీనామా చేసినా, ఆ కేసులు ముగియకూడదని పిటిషనర్ పేర్కొన్నారు. స్పీకర్/ఛైర్మన్ రాజీనామాను స్వచ్ఛందంగా, నిజమైనదేనా అని ఆధారాలతో పరిశీలించి, కారణాలతో కూడిన ఉత్తర్వు ఇవ్వాలని కోరారు. రాజీనామాలు, అనర్హత కేసులపై సమయబద్ధంగా, పారదర్శకంగా, కారణాలతో నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పీకర్ - కేంద్రీకృత విచారణ వ్యవస్థపై సంస్థాగత సమీక్ష జరపాలని పిటిషనర్ కోరారు. హంగ్ అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటుకు ఉన్న మెజారిటీని అసెంబ్లీలోనే (సభ్యులు ఆర్టికల్ 188 కింద ప్రమాణస్వీకారం చేసిన తర్వాత) పరీక్షించాలని విన్నవించారు.

అనర్హత విచారణ పెండింగ్‌లో ఉన్నప్పుడు రాజీనామా చేసినా అనర్హత విచారణను రద్దు చేయకూడదని కోరారు. స్పీకర్ ఈ రెండింటిపైనా రాజీనామా, అనర్హత కారణాలతో ఉత్తర్వులు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు పిటిషనర్ విజ్ఞప్తి చేశారు.

కొలువుదీరిన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

- **మేయర్‌గా బొల్లెద్దుల విజయ ప్రత్యూష, డిప్యూటీ మేయర్‌గా అంబిలి కాశీ విశ్వనాథ్ ఏకగ్రీవ ఎన్నిక**
- **ప్రమాణ స్వీకారం చేయించిన కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి**
- **హాజరైన మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యే గౌరు చరిత**
- **ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాం: మేయర్ విజయ ప్రత్యూష**





కర్నూలు , కర్నూలు నగరపాలక సంస్థకు నూతన సారథులు బాధ్యతలు చేపట్టారు. మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారంతో నగరపాలక సంస్థ నూతన పాలకవర్గం కొలువుదీరింది. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో ప్రిసైడింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మేయర్‌గా బొల్లెద్దుల విజయ ప్రత్యూష, డిప్యూటీ మేయర్‌గా 18వ వార్డు సభ్యుడు అంబిలి కాశీ విశ్వనాథ్ (బీజేపీ) ఎన్నికయ్యారు.

ముందుగా నూతన మేయర్ బొల్లెద్దుల విజయ ప్రత్యూషతో జిల్లా కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వార్డు సభ్యులందరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆ తర్వాత డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహించారు. 18వ వార్డు సభ్యుడు అంబిలి కాశీ విశ్వనాథ్ పేరును 61వ వార్డు సభ్యుడు గాజుల వెంకట విజయ భాస్కర్ ప్రతిపాదించగా, 55వ వార్డు సభ్యుడు కె. రవికుమార్ బలపరిచారు. డిప్యూటీ మేయర్ పదవికి బీజేపీ తరఫున అంబిలి కాశీ విశ్వనాథ్ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. అనంతరం ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించి కలెక్టర్ అభినందనలు తెలిపారుఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహారశుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి హాజరై నూతన మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

నగరాన్ని నివాసయోగ్యంగా తీర్చిదిద్దాలి

కర్నూలు నగరాన్ని మెరుగైన మౌలిక సదుపాయాలతో సుందరమైన, నివాసయోగ్యమైన నగరంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆకాంక్షించారు. మేయర్, డిప్యూటీ మేయర్, వార్డు సభ్యులందరూ సమన్వయంతో పనిచేస్తూ నగర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యం: మేయర్ విజయ ప్రత్యూష

మేయర్‌గా అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, కర్నూలు నగర ప్రజలకు బొల్లెద్దుల విజయ ప్రత్యూష హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మేయర్ పదవి కేవలం హోదా మాత్రమే కాదని, లక్షలాది మంది నగర ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు. కర్నూలు నగర సమగ్ర అభివృద్ధే తన ముందున్న ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.



మార్కెట్లో మళ్లీ ఐపీఓల సందడి

●దేశీ మార్కెట్లో మళ్లీ పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)ల సందడి మొదలు కానుంది. డిసెంబరు చివరి నాటికి 29 కంపెనీలు మొత్తం... మార్కెట్లో మళ్లీ ఐపీఓల సందడి

●రూ.42,000 కోట్ల సమీకరణకు 29 కంపెనీల సన్నాహాలు

న్యూఢిల్లీ: దేశీ మార్కెట్లో మళ్లీ పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)ల సందడి మొదలు కానుంది. డిసెంబరు చివరి నాటికి 29 కంపెనీలు మొత్తం రూ.42,000 కోట్ల సమీకరణకు సిద్ధమవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఒడుదొడుకులు తగ్గడం, దేశీయంగా ఇన్వెస్టర్లలో విశ్వాసం మెరుగుపడడంతో పబ్లిక్ ఇష్యూలకు కంపెనీలు సన్నాహాలు చేసుకుంటున్నాయి. ముఖ్యం గా మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడడాన్ని నిధుల సమీకరణకు సానుకూలంగా చూస్తున్నాయి.

కార్స్‌బర్గ్ రూ.6,650 కోట్ల ఇష్యూ: ఆల్కహాలిక్ బెవరేజెస్ వ్యాపారంలోని ఈ సంస్థ రూ.6,650 కోట్లు సమీకరించే లక్ష్యంతో ఉంది. డిసెంబరులోపే ఈ ఐపీఓ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాగే, అవాడా ఎలక్ట్రోల రూ.6,000 కోట్లు, కల్ట్‌ఫిట్ రూ.4,000 కోట్ల సమీకరణ సన్నాహాలతో ఉన్నాయి. కుమార మంగళం బిర్లా కుమార్తె అనన్య బిర్లా నిర్వహణలోని స్వతంత్ర మైక్రోఫిన్‌తో పాటు ఎన్‌క్యూబ్ ఎథికల్స్ చెరో రూ.3,000 కోట్లు సమీకరించనున్నాయి.ఆ తర్వాత విశ్వరాజ్ ఎన్విరాన్‌మెంట్ రూ.2,250 కోట్లు, మైల్‌స్టోన్ గేర్స్ రూ.1,100 కోట్లు, పారామోటార్ డిజిటల్ టెక్ రూ.1,000 కోట్ల ఇష్యూతో రానున్నాయి.

భారీ లాభాలతో మొదలై నష్టాల్లోకి జారిన సెన్సెక్స్, నిఫ్టీ..



ఇవాళ దేశీయ స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ఉన్నప్పటికీ, ఉదయం భారీ లాభాలతో ప్రారంభమైన సూచీలు, ఆ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో నష్టాల్లోకి జారుకున్నాయి. బీఎస్ఈ సెన్సెక్స్: క్రితం ముగింపు (83,919.71) తో పోలిస్తే ఉదయం 84,421.97 వద్ద భారీ లాభాలతో మొదలై, ఇంట్రాడేలో 84,662.96 గరిష్ఠాన్ని తాకింది. అయితే ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడితో 276.48 పాయింట్లు (-0.33%) నష్టపోయి 83,643.23 వద్ద ట్రేడవుతోంది. (ఒకానొక దశలో సెన్సెక్స్ 600 పాయింట్లకు పైగా పతనమై 83,210.08 కనిష్ఠాన్ని తాకింది). ఎన్ఎస్ఈ నిఫ్టీ: ఉదయం 25,929.15 వద్ద మొదలై 25,992.60 గరిష్ఠానికి చేరిన నిఫ్టీ, ఆ తర్వాత 94.00 పాయింట్లు (-0.36%) నష్టపోయి 25,706.60 వద్ద ట్రేడవుతోంది. (ఒకానొక దశలో 25,600 మార్కు దిగువకు పడిపోయి 25,567.30 కనిష్ఠాన్ని తాకింది).

బ్యాంక్ నిఫ్టీ, బ్రాడర్ మార్కెట్లు: బ్యాంకింగ్ షేర్లలో అమ్మకాల వెల్లువతో బ్యాంక్ నిఫ్టీ 2 శాతానికి పైగా కుప్పకూలింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీలు కూడా దాదాపు 1శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీ ఐటీ (టీఅట్ఎ ×ు) మినహా దాదాపు అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ముఖ్యంగా నిఫ్టీ మెటల్ 2శాతం పైగా నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. పీఎస్‌యూ బ్యాంక్, ఆటో, రియాల్టీ, ఫార్మా, ఆయిల్, గ్యాస్ రంగాలు నష్టాల్లో కొనసాగుతున్నాయి. టాటా స్టీల్, ఏపీఎల్ అపోలో ట్యూబ్స్ షేర్లు అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి.

లాభాల స్వీకరణ: ఇటీవల మార్కెట్లు వరుసగా నాలుగు వారాల పాటు భారీగా లాభపడటంతో, గరిష్ఠ స్థాయిల వద్ద ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించేందుకు మొగ్గు చూపారు. దీనికి తోడు ఏఐ (ూ×) ట్రేడింగ్‌పై ఆందోళనల కారణంగా గత వారం అమెరికా మార్కెట్లు భారీగా పతనమయ్యాయి.

భారత్‌లో భారీగా పెరుగుతున్న వైద్య ఖర్చుల వ్యయం..

ఒక్క ఏడాదిలోనే రూ.4.06 లక్షల కోట్ల ఖర్చు..



భారత్‌లో వైద్య ఖర్చులు ఏటా పెరుగుతున్నప్పటికీ, ప్రజలకు ప్రభుత్వ ఆరోగ్య సేవల ద్వారా కొంత ఉపశమనం లభిస్తున్నట్లు తాజా జాతీయ ఆరోగ్య ఖాతాల నివేదిక వెల్లడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశ మొత్తం ఆరోగ్య వ్యయం రూ.9.52 లక్షల కోట్లకు చేరుకుంది. గత పదేళ్లలో ప్రభుత్వ ఆరోగ్య వ్యయం మూడు రెట్లకు పైగా పెరిగింది. అయినప్పటికీ వైద్య ఖర్చుల్లో సామాన్య కుటుంబాలపై భారం ఇంకా ఎక్కువగానే ఉంది. ఈ ఏడాది కుటుంబాలు తమ సొంత డబ్బు నుంచి ఏకంగా రూ.4.06 లక్షల కోట్లు వైద్య సేవల కోసం ఖర్చు చేశాయి. మొత్తం ఆరోగ్య వ్యయంలో ఇది 42.7 శాతంగా ఉంది. 2013-14లో ఈ వాటా 64.2 శాతంగా ఉండడం గమనార్హం. అంటే పదేళ్లలో ప్రజలపై నేరుగా పడుతున్న వైద్య ఖర్చుల భారం కొంత తగ్గింది.

ఒక్క ఏడాదిలో రూ.4.14 లక్షల కోట్లు ఖర్చు..

ప్రభుత్వం ఆరోగ్య రంగంపై పెట్టే ఖర్చు 2023-24లో రూ.4.14 లక్షల కోట్లకు చేరుకుంది. మొత్తం ఆరోగ్య వ్యయంలో ప్రభుత్వ వాటా 43.5 శాతంగా నమోదైంది. అయితే దేశ స్థూల జాతీయోత్పత్తిలో ఆరోగ్య రంగంపై ప్రభుత్వ వ్యయం కేవలం 1.43 శాతంగానే ఉంది. మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రులతో పోలిస్తే ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్య ఖర్చులు దాదాపు రెండింతలుగా ఉన్నాయి. ప్రైవేటు ఆసుపత్రులపై రూ.2.67 లక్షల కోట్లు ఖర్చు కాగా, మొత్తం ప్రస్తుత ఆరోగ్య వ్యయంలో వాటి వాటా 31.9 శాతంగా ఉంది. మందుల కోసం దేశవ్యాప్తంగా రూ.2.53 లక్షల కోట్లు ఖర్చు చేశారు. ఇది మొత్తం ఆరోగ్య వ్యయంలో 30.2 శాతం. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి మందుల ఖర్చులు నిరంతర ఆర్థిక భారంగా మారుతున్నాయి.

ప్రైవేటు ఆరోగ్య బీమా ఖర్చే ఎక్కువ..

ఆరోగ్య బీమా ఖర్చులను పరిశీలిస్తే ప్రైవేటు ఆరోగ్య బీమా ద్వారా రూ.97,167 కోట్లు ఖర్చు కాగా, ప్రభుత్వ బీమా పథకాల ద్వారా రూ.33,385 కోట్లు ఖర్చయ్యాయి. అయినప్పటికీ ప్రజలు తమ జేబుల నుంచి చెల్లిస్తున్న మొత్తం ప్రభుత్వ ఆరోగ్య బీమా వ్యయం కంటే దాదాపు 12 రెట్లు ఎక్కువగా ఉంది. అలాగే మొత్తం ఆరోగ్య వ్యయంలో ఆసుపత్రుల్లో చేరి చికిత్స పొందేందుకు 38.2 శాతం ఖర్చు చేస్తున్నారు. వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకునే నివారణ వైద్య సేవలకు మాత్రం కేవలం 8.8 శాతమే కేటాయిస్తున్నారు. ప్రాథమిక వైద్య సేవలకు 46 శాతం ఖర్చు చేస్తున్నట్లు నివేదిక వెల్లడించింది.

ఆరోగ్య వ్యయంలో గణనీయమైన వ్యత్యాసాలు..

రాష్ట్రాల మధ్య కూడా ఆరోగ్య వ్యయంలో గణనీయమైన వ్యత్యాసాలు ఉన్నాయి. సిక్కింలో ఒక్కొక్కరిపై ప్రభుత్వ ఆరోగ్య వ్యయం రూ.16,026 కాగా, ఉత్తరప్రదేశ్‌లో కేవలం రూ.1,399గా ఉంది. అంటే ఈ రెండు రాష్ట్రాల మధ్య 11 రెట్లకు పైగా తేడా ఉంది. కుటుంబాలు నేరుగా భరించే వైద్య ఖర్చుల వాటా కేరళలో 65.2 శాతం ఉండగా, కర్ణాటకలో 28.5 శాతంగా నమోదైంది. ఈ గణాంకాలు ప్రభుత్వ ఆరోగ్య పెట్టుబడులు పెరుగుతున్నప్పటికీ, సామాన్య కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం ఇంకా కొనసాగుతోందని స్పష్టం చేస్తున్నాయి. అందరికీ అందుబాటు ధరల్లో వైద్యం, మెరుగైన ప్రభుత్వ ఆసుపత్రులు, విస్తృత ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించడంతో పాటు వ్యాధుల నివారణ, ముందస్తు గుర్తింపుపై మరింత పెట్టుబడి పెట్టాల్సిన అవసరాన్ని ఈ నివేదిక సూచిస్తోంది.

ఈ చెట్టు ఆకులతో మధుమేహం, ఊబకాయం రెండింటికీ చెక్ పెట్టొచ్చట.. ఎలాగో తెలుసా..!



ప్రస్తుత జీవనశైలి (ూఅటవ ర్ఎశ్రీవ), ఆహారపు అలవాట్ల కారణంగా అనేక అనారోగ్యాలు ప్రబలుతున్నాయి. మధుమేహం, ఊబకాయం లాంటి సమస్యలతో చాలామంది బాధపడుతున్నారు. ఆ సమస్యల నుంచి బయటపడేందుకు చాలామంది అనేక ప్రయత్నాలు చేసి కూడా విఫలమవుతున్నారు. అయితే ఈ మధుమేహం, ఊబకాయం సమస్యలకు చెక్ పెట్టేందుకు జామ ఆకులు అద్భుత ఔషధంగా పనిచేస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడంవల్ల ఈ రెండు సమస్యలకే కాకుండా అనేక ఇతర అనారోగ్య సమస్యలకు కూడా పరిష్కారం ఉంటుందని అంటున్నారు. జామాకు ప్రయోజనాలను ఇప్పుడు తెలుసుకుందాం..ప్రయోజనాలు..జామ ఆకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. జామ ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ మైక్రోబియల్ లక్షణాలు ఉన్నాయి. ఇవి కడుపు పూతల నుంచి శరీరాన్ని రక్షించడంలో సహాయపడుతాయి. దగ్గు, దురద మొదలైన వాటితో బాధపడుతున్నవారు జామ ఆకులను తినాలి. ఎందుకంటే వీటిలో శరీరానికి ఉపశమనాన్ని అందించే యాంటీ అలర్జీ లక్షణాలు ఉంటాయి. అంతేకాదు జామ ఆకులను వివిధ రూపాల్లో తీసుకుంటే ఆరోగ్యం మెరుగుపడుతుంది.జామ ఆకులను క్రమం తప్పకుండా తీసుకుంటూ ఉంటే మగవారికి మేలు చేస్తుంది. సంతానలేమి సమస్యను దూరం చేస్తుంది. జామ ఆకుల సారాన్ని తీసుకుంటే స్మెర్మ్ నాణ్యత, కౌంట్ పెరుగుతుంది. జామ ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుంచి ఉపశమనం అందిస్తాయి. జామ ఆకులను రెగ్యులర్‌గా తింటే ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది.జామపండుతో ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో జామ ఆకులతో కూడా అంతకుమించి ప్రయోజనాలు పొందవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జామాకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ మైక్రోబయిల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. జామ ఆకులు క్యాలరీ ఫ్రీ. ఇవి బరువు తగ్గడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి.

మా నీళ్లు తాగడానికి సురక్షితమే.. బ్రోమేట్ పరీక్షలపై బిస్లరీ క్లారిటీ



బిస్లరీ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ సురక్షితం కాదంటూ భారత ఆహార భద్రత, ప్రమాణాల సంస్థ చేసిన ప్రకటనపై కంపెనీ స్పందించింది. తమ ఉత్పత్తులు తాగడానికి సురక్షితమేనని, నాణ్యత నియంత్రణలో భాగంగా కఠినమైన పరీక్షలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేసింది. గోవాలోని తమ తయారీ కేంద్రం నుంచి సేకరించిన నమూనాల పరీక్షల విషయంలో తలెత్తిన వివాదంపై వివరణ ఇచ్చింది. పరిమితికి మించి బ్రోమేట్ ఉన్నట్లు నమోదైన నమూనాను స్వతంత్ర ల్యాబ్‌లలో పరీక్షించగా, నిర్దేశిత పరిమితుల్లోనే ఉన్నట్లు తేలిందని పేర్కొంది.

2025 సెప్టెంబర్ 30న గోవాలోని తమ తయారీ కేంద్రం నుంచి ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆరు నమూనాలను సేకరించిందని బిస్లరీ తెలిపింది. ప్రాథమిక పరీక్షల్లో ఐదు నమూనాలు అన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్లు తేలిందని పేర్కొంది. ఆరో నమూనాలో మాత్రం లీటరుకు 10 మైక్రోగ్రాముల బ్రోమేట్ పరిమితికి బదులుగా 12 మైక్రోగ్రాములు నమోదైనట్లు వెల్లడించింది. దీనిపై అప్పీల్ చేయగా, రిఫరల్ ల్యాబొరేటరీలో నిర్వహించిన పరీక్షల్లో బ్రోమేట్ స్థాయి నిర్దేశిత పరిమితిలోనే ఉన్నట్లు తేలిందని కంపెనీ వివరించింది. అదే నమూనాను ఎఫ్ఎస్ఎస్ఏఐ గుర్తింపు పొందిన మరో స్వతంత్ర ల్యాబొరేటరీలోనూ పరీక్షించగా, బ్రోమేట్ పరిమితికి లోబడే ఉన్నట్లు నిర్ధారణ అయ్యిందని పేర్కొంది. స్వతంత్ర పరీక్షల ఫలితాలను జతచేస్తూ 2026 ఫిబ్రవరి 2న ఎఫ్ఎస్ఎస్ఏఐ వెస్టర్న్ రీజినల్ కార్యాలయానికి అధికారిక లేఖ పంపినట్లు బిస్లరీ తెలిపింది. అయితే ఆ తర్వాత సంస్థ నుంచి ఎలాంటి సమాచారం అందలేదని పేర్కొంది. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న నోటీసు తమకు ఈ-మెయిల్ ద్వారా గానీ, భౌతికంగా గానీ అందలేదని, ఎఫ్ఎస్ఎస్ఏఐ వెబ్‌సైట్‌లోనూ ఆ నోటీసును గుర్తించలేకపోయామని వివరించింది.

తాగునీటి భద్రత తమకు అత్యంత ప్రాధాన్యమని బిస్లరీ స్పష్టం చేసింది. తయారీ ప్రక్రియలో 10 దశల నాణ్యత నియంత్రణ విధానాన్ని అనుసరిస్తున్నామని, 90కి పైగా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపింది. దేశవ్యాప్తంగా ఉన్న తమ తయారీ కేంద్రాల్లో కఠినమైన నాణ్యత ప్రమాణాలను అమలు చేస్తున్నామని పేర్కొంది. వినియోగదారులకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు కట్టుబడి ఉన్నామని, ఈ అంశంపై నియంత్రణ సంస్థతో తగిన ప్రక్రియలో సహకరిస్తామని వెల్లడించింది.



ఆయనే నా కళ్లలో ప్రత్యేకతను గుర్తించారు

'భోగి' సినిమాలో మందారం పాత్రతో సరికొత్త అవతారంలో కనిపించబోతున్న డింపుల్ హయాతీ. ఇప్పటివరకు గ్లామర్ డాల్‌గా, డాన్సర్‌గా చూసిన ప్రేక్షకులు ఈసారి తనలోని కొత్త కోణాన్ని చూస్తారని ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

ణఱఎజూశ్రీవ ఝఝ్ష్ట్రఱ: ఆయనే నా కళ్లలో ప్రత్యేకతను గుర్తించారు'ఇప్పటిదాకా నన్ను గ్లామర్ డాల్‌గా, డాన్సర్‌గా మాత్రమే తెరపై చూశారు. ఇప్పుడు నాలోని కొత్త యాంగిల్ బయటకు రాబోతుంది. మందారం పాత్రతో కొత్త డింపుల్‌ను చూస్తారు. ఈ క్రెడిట్ అంతా దర్శకుడికే దక్కుతుంది" అని డింపుల్ హయాతీ అన్నారు.

పరమేశ్వరన్ జంటగా నటిస్తున్న 'భోగి' చిత్రంలో డింపుల్ హయాతీ మందారం పాత్రలో కనిపించనున్నారు. కె.కె. రాధామోహన్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రానికి సంపత్ నంది దర్శకత్వం వహించారు. ఈ నెల 27న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.సినిమా వార్తలుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డింపుల్ మాట్లాడుతూ 'తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని, నలుగురిలో ప్రత్యేకంగా నిలవాలని ప్రతి ఆర్టిస్ట్ కలలు కంటుంటారు. మన దగ్గరకు వచ్చిన అవకాశాల్లో ఏది చేయగలమో, ఏది మంచిదో అదే ఎంచుకుంటాం. అలా వచ్చిన అవకాశమే 'భోగి' చిత్రంలోని మందారం పాత్ర. రాధామోహన్ నిర్మించే మరో సినిమాలోని పాత్ర కోసం ఆయన్ను కలిశాను. ఆ సందర్భంలో సంపత్ నంది కలిసి ఈ కథ చెప్పారు. వేరే సినిమా చేయాల్సిన నేను మందారం పాత్ర చేస్తానని అడిగాను. అలా నాకు ఈ అవకాశం వచ్చింది. పాత్ర గురించి వినగానే ఇది నేనే చేయాలని నిర్ణయించుకున్నాను. నా కెరీర్‌కు ప్రత్యేక గుర్తింపు తెచ్చే పాత్ర ఇది. ఇప్పటిదాకా నన్ను గ్లామర్ డాల్‌గా, డాన్సర్‌గా చూశారు. ఇవన్నీ పక్కనపెట్టి తొలిసారిగా ఓ దర్శకుడు నా కళ్లపై దృష్టిపెట్టి ఈ పాత్ర ఇచ్చారు.



మమిత బైజు వీడియో. ఇంతకన్నా దారుణం ఉంటుందా?

పెరుగుతున్న టెక్నాలజీ సెలబ్రిటీల పాలిట శాపంగా మారింది. మంచి, అభివృద్ధికి ఉపయోగించాల్సిన టెక్నాలజీని కొందరు దుర్వినియోగం చేస్తున్నారు. సెలబ్రిటీల ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేస్తూ అసభ్యకరమైన డీప్‌ఫేక్ కంటెంట్‌ను సృష్టించడం రోజురోజుకూ పెరుగుతోంది. ఇప్పటికే రష్మిక మందన్నా, జాన్వీకపూర్; మృణాల్ ఠాకూర్ ఇలా చాలామంది సెలబ్రిటీలు ఏఐ వీడియోలతో ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు అలాంటి వీడియోనే మరొకటి సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. మలయాళ నటి మమితా బైజు, ప్రదీప్ రంగనాథన్‌పై మాటల్లో చెప్పలేని తరహాలో ఓ వీడియోను ఏఐలో క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు కొందరు ఆకతాయిలు. మమితా, ప్రదీప్ కలిసి నటించిన 'డ్యూడ్' సినిమా ఫుటేజ్‌ను ఉపయోగించి, వారి అనుమతి లేకుండా అభ్యంతరకరమైన ఏఐ వీడియోను రూపొందించారు. భావోద్వేగభరితంగా సాగే ఆ సన్నివేశాన్ని పోర్న్ వీడియో తరహాలో జుగుప్సాకరంగా రూపొందించారు. మాటల్లో వర్ణించలేనంత అసభ్యకరంగా ఆ వీడియో ఉంది. అది సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకరి వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ఇలాంటి కంటెంట్‌ను సృష్టించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు. ఇంతకన్నా దారుణమైన చర్య ఉండదని మరికొందరు మంది పడుతున్నారు.

నాగ చైతన్య 'వృషకర్మ' రన్‌టైమ్ 3 గంటలకు పైగానే

థ్రిల్లర్ మూవీపై ఆసక్తికర ప్రచారం!



అక్కినేని నాగ చైతన్య కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో, అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వృషకర్మ'. విభిన్న కథాంశంతో రూపొందుతున్న ఈ మిస్టికల్ థ్రిల్లర్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. 'విరూపాక్ష'తో మంచి విజయాన్ని అందుకున్న దర్శకుడు కార్తీక్ దండు ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. డిసెంబర్ 4న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఓ ఆసక్తికర వార్త సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. 'వృషకర్మ' రన్‌టైమ్ మూడు గంటలకు పైగా ఉండబోతుందనే ప్రచారం జరుగుతోంది. సాధారణంగా థ్రిల్లర్ సినిమాలు వేగవంతమైన కథనం, ఉత్కంఠభరిత సన్నివేశాలతో తక్కువ నిడివిలో ప్రేక్షకులను ఆకట్టుకుంటాయి. అలాంటిది ఈ సినిమా మూడు గంటలకు పైగా ఉంటుందనే వార్త ఆసక్తిని పెంచుతోంది.

అయితే ఈ రన్‌టైమ్‌పై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన రాలేదు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయి సర్టిఫికెట్ వచ్చిన తర్వాత సినిమా నిడివిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. నిజంగానే మూడు గంటలకు పైగా సినిమా ఉంటుందా? లేక ప్రచారంలో ఉన్న వార్తల్లో నిజం ఎంత? అనేది తెలియాల్సి ఉంది. ఈ సినిమాలో నాగ చైతన్యకు జోడీగా మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. వీరితో పాటు స్పర్శ్ శ్రీవాస్తవ, జయరామ్, కియారా ఖన్నా తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

రన్‌రంగం భారత్ 720/9 డిక్లేర్డ్



ఇద్దరు శతక్కొట్టారు.. మరో నలుగురు అర్ధ సెంచరీలు బాదారు..! వచ్చిన ఆటగాడు వచ్చినట్టు న్యూజిలాండ్ బౌలింగ్‌ను తుత్తునియలు చేస్తూ.. వెల్లింగ్టన్ లో 'రన్ రంగం' సృష్టించడంతో విదేశీ గడ్డపై భారత్ అత్యధిక స్కోరుతో పాటు పలు రికార్డుల దుమ్ముదులిపింది. తొలి టెస్టులో గెలిచే అవకాశం, అర్హత ఇప్పుడు టీమిండియాకే ఉన్నాయి. ఆఖరి రోజు జట్టును గెలిపించే బాధ్యత ఇక బౌలర్లదే

వెల్లింగ్టన్: న్యూజిలాండ్‌తో తొలి టెస్టును భారత్ పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకుంది.. రిషబ్ పంత్ (153 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో 128) మెరుపు శతకంతో విజృంభించడంతో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌ను 720/9 రికార్డు స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. ధ్రువ్ జురెల్ (79 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్సర్‌తో 78) కూడా మెరుపులు మెరిపించడంతో ఓవర్‌నైట్ స్కోరు 486/4తో ఆదివారం ఆట కొనసాగించిన టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 352 పరుగుల భారీ ఆధిక్యం అందుకుంది.

చివరి రోజు కివీస్ పోరాటం..



న్యూజిలాండ్ గడ్డపై భారత్ భారీ ఆధిక్యం సాధించినా తొలి టెస్టులో విజయాన్ని అందుకోలేకపోయింది. వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్‌లో జరిగిన తొలి టెస్టు డ్రాగా ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 9 వికెట్లకు 720 పరుగులు చేసి డిక్లేర్ చేసినప్పటికీ.. చివరి రోజు న్యూజిలాండ్ బ్యాటర్లు పట్టుదలతో వికెట్లు కాపాడుకోవడంతో మ్యాచ్ ఫలితం తేలలేదు.

తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ 368 పరుగులకు ఆలౌట్ కాగా.. భారత్ 720/9 వద్ద ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో టీమిండియాకు 352 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్‌ను త్వరగా ఆలౌట్ చేసి విజయం సాధించాలని భారత్ భావించింది. అయితే చివరి రోజు పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో ఆ లక్ష్యం నెరవేరలేదు. ఓవర్‌నైట్ బ్యాటర్లు డెవాన్ కాన్వే (65), రచిన్ రవీంద్ర (37)లను భారత్ అవుట్ చేయడంతో గెలుపుపై ఆశలు చిగురించాయి.

టామ్ బ్లండెల్ వికెట్ కూడా భోజన విరామం తర్వాత త్వరగానే పడింది. ఆ తర్వాత డారిల్ మిచెల్, గ్లెన్ ఫిలిప్స్ భారత బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. వీరిద్దరూ వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడుతూ భారత బౌలర్ల ప్రయత్నాలను అడ్డుకున్నారు. భారత బౌలర్లు పలుమార్లు వికెట్లు తీసే అవకాశాలు సృష్టించినా వాటిని సద్వినియోగం చేసుకోలేకపోయారు. ముఖ్యంగా డారిల్ మిచెల్ రనౌట్ చేసే అవకాశాన్ని ఆకాశ్ దీప్ చేజార్చడం భారత్‌కు నిరాశ కలిగించింది. చివరకు న్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 239 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రాగా ముగించింది.